# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## DEBATES

## OFFICIAL REPORT

Fortieth day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly

## THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 14th August, 1972.

The House met at Three of the Clock.

(Mr. Speaker, Sri P. Ranga Reddy in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Levying Penalty on Tobacco

511—

* 1019 Q. Sri D. Rajagopala Reddy :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the R. D. O. of Kandukuru has levied a penalty of Rs. 1,200 due to the fact that tobacco was raised in the Tank of Alavalapadu, Darsi Taluq instead of food crops ; and

(b) the reasons for not collecting the penalty levied so far ?

The Chief Minister (Sri P. V. Narasimha Rao) :—(a) The charge of Rs. 1,200 was levied towards both assessment and penalty for the unauthorised cultivation of the tank of Alavalapadu and not for raising Tobacco instead of food crops.

(b) Against the orders imposing the penalty and eviction, the encroacher preferred a revision to Government and it was rejected on 3-4-72 and the interim stay granted was vacated. The Collector was also requested to recover the penalty imposed. However the Collector has reported that on account of drought, the collection of both arrear and current land revenue has been postponed upto the end of Fasli 1381.

శ్రీ పి. వి. కె. రావు (కాకినాడ):—ఈ పెనాల్టి ఎవరిమీద విధించారు? వారు ఏ పార్టీకి చెందినవారు ?

శ్రీ పి. వి. నరసింహారావు :—పార్టీ మీదకాదు. మనుషులమీద. కె. కోటయ్య అనే ఆయనమీద వేశారు.

శ్రీ డి. వెంకటేశం (పమ్మి) :—టాంక్ బెడ్స్‌లో స్పెషల్ క్రాప్స్ ప్లాంట్స్ వేస్తారు. అలాంటప్పుడు పొగాకు వేయడంవల్ల ఏ యిబ్బంది కలిగిందనే ఉద్దేశ్యంతో పెనాల్టి విధించబడింది?

శ్రీ పి. వి. నరసింహారావు : పొగాకు వేయడం కాదు. టాంక్‌బెడ్‌లో 24 ఎకరాలు ఎంక్రోచ్ చేసి వేయడం అనేది అబ్జక్షనబుల్. పెద్ద విస్తీర్ణం. అవంతా లెక్కవేస్తే రూ. 1200 అయింది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (కురజాల) :—రూ. 1200 అన్నారు. ఇది ఒక సంవత్సరము దేనా? ఎన్ని యకరాలు వేస్తే ఎన్ని రెట్లు వేసినారు?

శ్రీ పి. వి. నరసింహారావు : —24 యకరములు. In the present cese. Sri Kotaiah has encroached to the extent of 24 Acs. 50 Cents by raising tobacco crop. As the encroachment was objectionable, a penalty 19 times the assessment was ordered and eviction was ordered. The charges and penalty amounted to Rs, 1,200-

శ్రీ డి. రాజగోపాలరెడ్డి :—ఈ పెనాల్టి వసూలు చేయబడిందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—చేయలేదు.

శ్రీ డి. రాజగోపాలరెడ్డి :—ఎందుకుగాను వసూలు చేయలేదు?

శ్రీ పి. వి. నరసింహారావు :—పోస్టుపోన్ చేశారని చెప్పాను. The Collector has reported that on account of the drought the collection of the current assessment and the penalty has been postponed to F. 1381.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):—ఈయన లాండ్‌లెస్ పూరా, లాండు హోల్డరా? ఈ పెనాల్టి ఆయనదగ్గరనుంచి వసూలుచేయడానికి అవకాశం ఉన్నదా లేదా? ఏ ఫసలీలో వేశారు?

శ్రీ పి. వి. నరసింహారావు : —అవకాశం ఉన్నదికనుకనే వేశారు. లాండ్‌లెస్ పూర్ కాదు. లాండ్‌లార్డ్సు అని రూ. 1200 వేశారు. He is liable to pay the penality.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—లాండ్‌లెస్ పూర్ అయితే రాకుండా చూస్తారు. లాండ్ ఉన్న ఆయన 24 యకరాలు పైరువేసుకుని పండించుకొనేదాకా ఎందుకు ఊరుకొన్నారు?

శ్రీ పి. వి. నరసింహారావు :—రాకుండా చేయడం ఉత్తమం. ఒకప్పుడు వాళ్ళు రాకుండా చేయకముందే వచ్చేస్తారు.

## LEVY OF TAX ON HOUSE-SITES

512—

*849 Q.—Sri M. Nagi Reddy :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether there are any proposals with the Government to levy some form of tax on house sites ; and

(b) if so, the details of the same ?

Sri P. V. Narasimha Rao :- (a) According to section 3(1) of the Andhra Pradesh Non Agricultural Lands Assessment Act, 1963, if the Agricultural Lands is used for non agricultural purposes non-agricultural assessment shall be levied in all the Towns with a population of 15,000 and above ranging from ½ N.P. to 4 Np. per Sq Yard depending upon the density of the population.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :- నాన్ అగ్రికల్చర్ లాండ్‌మీద అదనంగా టాక్స్ వేసేటప్పుడు ఏ పద్ధతిమీద వేస్తారు?

శ్రీ పి. వి. నరసింహారావు :- 15 వేలకన్న పైబడినటువంటి పట్టణాలలో నాన్ అగ్రికల్చర్ లాండ్‌పైన ఒక గజమునకు సగం పైసనుంచి ఒక పైసవరకు ఆయొక్క జనాభానుబట్టి వేయడం జరుగుతుంది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :- 15 వేల జనాభా పైబడినటువంటి పల్లెటూళ్ళలో కొన్ని నాన్ అగ్రికల్చర్ లాండ్స్‌మీద చిన్న చిన్న [illegible] పెడితే వాటిమీదకూడ వేస్తున్నారు. ఎందుకు

Sri P. V. Narasimha Rao :- According to Section (6) of the Land Revenue Enhancement Act 1967, every pattadar was liable to pay from 1-7-66 an aggregate amount of Rs. 10/- and less as land revenue .... However there may be cases in villages where Harijans and non-Harijans might have constructed houses for residential on the patta land revenue. In such cases these sites are liable to payment of land revenue according to the notification issued under Sub-section 15 (1) of the Andhra Pradesh Land Revenue Enhancement Act 1967. Under G.O. No. 7 3 Revenue dated 28th July 1970, Harijans and Girijans have been exempted from this. Others are not exempted.

అందుచేత వారు వ్యవసాయ భూమిమీద యిళ్ళు కట్టుకున్నట్లయితే దానికి ఎగ్జంప్షన్ లేదు. వ్యవసాయ భూమినుంచి దానిని మార్చి వ్యవసాయేతర భూమిగా నమోదు చేయించేవరకు యిది లెవి అవుతుంది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :- గ్రామకంఠాలు లేక, స్థలాలు లేక ప్రక్కన ఉన్నటువంటి పట్టాభూములలో రైతులు యిళ్ళు కట్టుకుంటున్నారు. గ్రామకంఠంలోకి మార్చాలని అడిగితే సంవత్సరాలు అయినా జరగడం లేదు. పంచాయతీపన్ను, వ్యవసాయపన్ను కూడ వారిమీద పడుతున్నది. కాబట్టి యిళ్లు పెట్టుకొనే స్థలాలపైన, గిరిజనులుగాని హరిజనులుగాని, హిందువులుగాని పన్ను తీసివేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :- గ్రామాలలో అగ్రికల్చర్ లాండ్‌గా వుండి మార్చకుండా వున్నట్లయితే అగ్రికల్చర్ లాండ్‌క్రింద ప్రతి సంవత్సరం తీసుకొనే విధంగా తీసుకుంటారు. దానిని మార్చడం అవసరం. తొందరగా మార్చమని చెప్తాము.

శ్రీ సి. వి. కె. రావు :- ఇప్పుడు హరిజనులకు, గిరిజనులకు ఎగ్జంప్షన్ ఇచ్చాము అన్నారు. వారితోపాటు ఇతర పేద వర్గాలు ఉన్నాయి. వారికి కూడ ఎగ్జంప్షన్ ఇస్తే బాగా ఉంటుంది. ఆ విషయం ఆలోచిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—రాపిడాయిను తెలంగాణాలోనే ఉంచుతున్నాం.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—భద్రాచలంలో ఉంటున్నవారికి ఇటు తెలంగాణాలో గాని, అటు ఆంధ్ర ఏరియాలో గాని ఫెసిలిటీస్ ఏమీ దొరకడం లేదు. ఎన్ని సంవత్సరాలనుంచో ఈ విషయం ఇక్కడ వస్తూనే ఉంది, ఎప్పటికప్పుడు ప్రభుత్వం ఆలోచిస్తున్నామని చెప్పడమే తప్ప, ఒక డెడ్‌లైన్ ఫిక్స్‌చేసి నిర్ణయం తీసుకోవడం జరగలేదు, అక్కడి ప్రజల ఇబ్బందులను గుర్తించి, ఇప్పటికైనా ప్రభుత్వం ఒక డెడ్‌లైన్ ఫిక్స్‌చేసి ఒక నిర్ణయం తీసుకుంటారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—గత నాలుగు సంవత్సరాల నుంచి కూడా వారికి తెలంగాణాలో దొరికే సౌకర్యాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందా, లేదా అని— ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఉన్నప్పటికీ—రాష్ట్రప్రభుత్వం పరిశీలించి. వారికి ఏమయినా ఇవ్వడానికి వీలవుతుందా, అనేది పరిశీలిస్తే, ఏమాత్రం ఇచ్చినా వారి స్టేటస్ పెరిగే పరిస్థితి కనబడలేదు. అందువలన. యీలోపల, ఖమ్మం జిల్లాలో ఉన్నంతవరకు మా పరిస్థితి యీ విధంగానే ఉంటుంది, మమ్మల్ని ఉపేక్షిస్తున్నారు, అందువలన మమ్మల్ని తూర్పుగోదావరి జిల్లాలో కలమని కోరారు. ఆ విషయమే నేను ఇంతకు ముందు చెప్పినట్లు ట్రయబల్స్ అడ్వయిజరీ కౌన్సిల్‌వారి అభిప్రాయంకూడా వస్తుంది. వారికి ఏమైనా చేయడానికి వీలవుతుందేమోనని ప్రభుత్వం ప్రయత్నించింది, అంతే తప్ప వారికి ఇబ్బంది కలిగించాలని కాదు.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఇప్పటికే వారు చాలా నష్టపోయారు తూర్పు గోదావరిలో వారిని కలపడం తేలికే. రిపీల్ చేయవచ్చు. కాని, కల్చర్ రీత్యా, కట్టుబాట్లు, అలవాట్లు, బాక్‌వర్డునెస్, ట్రైబల్ ఏరియా దృష్ట్యా, తెలంగాణాలో ఉంటే ఎడ్వాంటేజియస్‌గా ఉంటుంది, కనుక, ప్రభుత్వం పునఃపరిశీలించి, తెలంగాణాలోనే ఉంచడానికి ఆలోచిస్తుందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అది సాధ్యపడడం లేదు. కాని, వారు అక్కడ తూర్పుగోదావరి జిల్లాలో పొందుతున్న సౌకర్యాలు హక్కులు, అధికారాల దృష్ట్యా, రాజమండ్రి, కాకినాడలకు వారు వెళ్ళవలసి వస్తున్నది. అందుచేత, మమ్మల్ని వెంటనే యిక్కడనైనా కలపండి, లేకపోతే తూర్పుగోదావరిలోనయినా కలపండి అని అన్నారు. ఇస్తారా అన్ని సౌకర్యాలు ఇచ్చి మమ్మల్ని ఖమ్మం జిల్లాలో ఉంచండి, లేకపోతే తూర్పుగోదావరిలో కలపండి, జాప్యం మాత్రం చేయవద్దు అన్నారు. కనుక, వారిని అక్కడకు పంపించడమే ఏకైక మార్గంగా కనబడుతున్నది. అదే చేయవలసి వస్తుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇది పద్నాలుగు సంవత్సరాలుగా ఉన్న విషయం. ఖమ్మం జిల్లాలో ఉన్నప్పటికి, ముల్కి ఎడ్వాంటెజెస్ ఏమీ వారికి ఉండడం లేదు; ఉద్యోగాలు ఇతర విషయాలలో వారికేమీ సౌకర్యం ఉండడం లేదు; అక్కడ ఆ ఏరియాలోని ఎడ్వాంటేజెస్ కూడా వారు పొందడం లేదు. వారి పరిస్థితి త్రిశంకు స్వర్గం మాదిరిగా ఉంది త్వరగా ఒక డెసిషన్ తీసుకుంటారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—త్వరగానే తీసుకుంటాము.

CHANGE OF THE NAMES OF TOWNS

514—

*1156 Q. Smt. J. Eshwari Bai: Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government have any proposals to change the names of the towns in Telangana region to their old historical telugu names as in Andhra region i.e. Machilipatnam, for Masulipatnam, Vijayawada for Bezwada etc. and

(b) if not, will the Government consider the same now so that Bhongir may be called as Bhuvanagiri, the capital city as Bhagyanagar, Nizamabad as Indur and Warangal as Orugal?

Sri P. V. Narasimha Rao: (a) There is no such general proposal before the Government. As and when a representation is received by the Government either from the public or any local body, it is being examined in consultation with the Government of India.

(b) A proposal to change the name of 'Warangal' to 'Orugallu' is under consideration of the Government. There are no other proposals under consideration for the change of name of 'Bhongir'' Nizamabad', and 'Capital City'.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):—పోనీ యిప్పుడు లేకపోయినా, ఇకముందయినా, ఆ విధంగా మార్చడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ పి. వి. నరసింహారావు:—ఇప్పటికి లేదు; తమరంతా కోరితే ఆ విషయం ఆలోచించాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఈ విషయంలో ప్రభుత్వం వద్ద రిప్రజెంటేషన్స్ ఏమైనా వున్నాయా? Have you got any representation from Nizamabad or Bhongir?

శ్రీ పి. వి. నరసింహారావు:—ఆలోచిస్తున్నారా అంటే లేదన్నాను. రిప్రజెంటేషన్ వుందో, లేదో నాకు తెలియదు. కాని మీరంతా సెలవిస్తే అది కూడా ఆలోచిస్తాం.

శ్రీ సి.వి.కె. రావు:—ఈ పేర్లు మార్చడం విషయంలో మా ఊరికి చాలా అన్యాయం చేశారు. ఇంగ్లీషు భాషలో Coconada అని వుండగా, దానిని కాంగ్రెసువారు అధికారంలోకి వచ్చి Kakinada గానే వున్నది, ఆ విధంగానే వుంచడానికి ఆలోచిస్తారా?

శ్రీ పి.వి. నరసింహారావు:—కాకినాడవారే రాంగ్ స్పెల్లింగ్ ఇంగ్లీషులో యిచ్చారు. 'We have restored it to the original respectable position from 'Coconada' to 'Kakinada.'

శ్రీ సి.వి.కె. రావు:—ఆ విషయం కాకినాడవారు చెప్పాలి, తెలంగాణా వారు చెప్పడమేమిటి?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—హైదరాబాదును భాగ్యనగరం మార్చడం విషయం ఆలోచనలో వుందా?

శ్రీ పి.వి. నరసింహారావు :—చెప్పాను ప్రస్తుతం ప్రపోజల్స్ లేవు చూద్దాం.

శ్రీ డి. వెంకటేశం :—ఉన్నపేర్లు యీ విధంగా మార్చాలంటే, ఎల్లారెడ్డిని ఈశ్వరీబాయిపురం అని మార్చాలా ?

శ్రీ పి.వి. నరసింహారావు : అప్పుడు ఎల్లా ఐతే ఈశ్వరీబాయిగారి పేరు వచ్చేస్తే మార్చవలసి ఉంటుంది. (నవ్వులు)

Sri M. Narayan Reddy (Bodhan):—Particularly, with regard to Nizamabad. It was only about 50 years ago that the name was changed from Indore to Nizamabad on Jubilee occasion. Taking our 25th anniversary of Independence as a more mometous and important occasion, will the hon. Chief Minister consider to revert it back to its old name of Indore? There was no reason to change it at that time, but for the visit of Nizam at that time.

Sri P.V. Narasimha Rao :- I have no objection to change any name. But in the case of Indore, there is the danger of its being confused with the name of Indore in Madhya Pradesh. That has to be considered more carefully in consultation with the Government of India. We had several places with the same name and there is a good deal of confusion. That will have to be considered.

### FUNDS MISUSED BY SOIL CONSERVATION STAFF IN ANANTAPUR DISTRICT

515—

* 1216 Q—Sarvasri Nallapa Reddi Srinivasul Reddi N. Venkatiah, L. Narayana, A. Sriramlu and Smt J. Eswari Bai:— Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that huge amounts of funds have been misused by the officers of Agriculture Department attending to Soil Conservation work in Anantapur District;

(b) how many officers were kept under suspension and who are they ;

(c) who has conducted the preliminary enquiry : and

(d) whether a copy of the enquiry report will be placed on the Table of the House ?

The Minister for Agriculture (Sri K. Venkataratnam) :—(a) the Enquiry Officer has reported that Government were put to a loss of Rs 10.78 lakh due to irregularities and misappropriation committed by Soil Conservation staff in execution of Rural Development Work in 1970-71 in Anantapur District.

(b) The following six Gazetted Officers have been placed under suspension (besides some non-Gazetted staff).

1. Sri B. Narayan Reddi, Senior Soil Conservation Officer.
2. Sri C. Sithapathi Rao, Divisional Soil Conservation Officer, Anantapur.
3. Sri P. S. Ravi, Assistant Soil Conservation Officer, Anantapur.

4. P. Rajagopala Rao, Assistant Soil Conservation Officer, Dharmavaram.

5. Sri B. H. Raja Rao, Assistant Soil Conservation Officer, Hindupur.

6. Sri V. S. Srinivasachari, Assistant Soil Conservation Officer, Kadiri.

(c) Sri Quadiruddin Khan, Additional Director of Agriculture with the assistance of Sri M. A. Baig, Joint Director of Agriculture has conducted the preliminary enquiry during June, 1971. The detailed enquiry has been conducted by Sri M. Hanumantha Reddy, Superintending Engineer, Public Works Department, Anantapur, on the basis of which the Officers were placed under suspension.

(d) No, Sir, not at this stage.

ENHANCEMENT OF ALLOWANCE FOR HOUSE SURGEONS

516—

*635 Q.—Sarvasri M. Omkar, V. Srikrishna, Vanka Satyanarayana & P. V. Ramana:—Will the hon. Minister for Health & Medical be pleased to state:

(a) whether it is a fact that the House Surgeons' Association of Andhra Pradesh represented to Government in March 1972 among other things, to enhance their allowance from Rs. 150 to 250;

(b) if so, what are the other demands; and

(c) will the Government consider accepting their demands including the one contained in clause (a)?

The Minister for Health and Medical (Sri Mohd. Ibrahim Ali Ansari):—(a) Yes, Sir.

(b) Other Demands:

1. Admissions to Medical Colleges may be restricted so as to relieve congestion in un-employment.

2. Paid Senior House Manship may be introduced on the analogy of Central Institutes.

3. Subsidised general practitioners system on the lines of National Health Services in U. K., may be introduced.

4. Hospital facilities may be provided.

5. Biannual sections of Post Graduate courses may be done.

(c) The matter is under consideration.

Sri V. Srikrishna:—They have given their demands in the month of March. The Hon'ble Minister says that they are still under consideration. They have quoted certain institutions where the internees are paid Rs. 50/- in Kerala and some other places. So similar thing may be provided in this State also. They asked for subsidised allowance in our State also. Why should the Government take so much time for consideration when there are precedents?

Sri Mohd. Ibrahim Ali Ansari :—As a matter of fact Rs. 150 which we are paying is on par with many other States. As far as other States are concerned, they have fixed the number of House Surgeons. We are taking as many as applied.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అది కొత్త సమస్యకాదు. బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పటినుండి తీసుకువస్తున్నాము. వేరే స్టేట్స్ 300 రూపాయలు ఇస్తున్నారు. కనీసం ఇక్కడ 250 రూపాయలు ఇవ్వమని అడుగుచున్నారు. కనీసం వారు పాస్అయి వస్తున్నారు కనుక హౌస్ సర్జన్లకు రూ. 250 అయినా ఇప్పిస్తారా?

శ్రీ ఇబ్రహిం అలీ అన్సారి :—హౌస్ సర్జన్స్ పాస్ అయిన తరువాత కారు. It is a part and parcel of their course. Unless they complete this House Surgeon course, they will not be given the certificates.

श्रीमती जे. ईश्वरी बाई :—इन से हस्पतालों को इतना फायदा होता है यह लोग डाक्टरों की पूरी डुयुटी करते हैं वही काम करते हैं जो एक डाक्टर करते हैं तो इन को देनें मे क्या नुक्सान हैं।

شری محمد ابراھیم علی انصاری - جتنا وہ کام کرتے ھیں اس کیلئے انکو (۱۵۰) روپیہ بھی دیئے جاتے ھیں-

As I have already mentioned, it is the part and parcel of the Course and they must complete this before they get the degrees.

శ్రీ వంకా సత్యనారాయణ :—వారి డిమాండ్స్‌లో హాస్టల్‌లో వుండనివ్వండనేది, ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు ఇంటర్‌వ్యూలు అక్కరలేదు, సీనియారిటీ ప్రకారం ఇవ్వవచ్చుకదా అనేవి వున్నాయి. అవి కన్సిడర్ చేయకుండా ఇవ్వవచ్చుకదా. అలా ఇస్తారా?

Sri Mohd. Ibrahim Ali Ansari :-We are giving them the accommodation as per the year of passing.

శ్రీ వంకా సత్యనారాయణ: —హాస్టల్స్‌లో సౌకర్యం కావాలని కోరారు దానికి అభ్యంతరం ఏమిటి?

Sri Mohd. Ibrahim Ali Ansari :—Wherever hostel facilities are there, we are providing them.

శ్రీ పి. వి. రమణ :—దీనికి గవర్నమెంటుకు అదనంగా అయ్యేఖర్చు ఎంత?

Sri Mohd. Ibrahim Ali Ansari :—We are examining that.

Sri C. V. K. Rao :—There are altogether 6 demands including the demand for enhancement of House Surgeon allowance. The House Surgeon is working as much as a Doctor. Atleast two demands should not the Government consider immediately and accept them?

Sri Mohd. Ibrahim Ali Ansari : —The main problem is finances.

Sri V. Srikrishna :—There is a very simple demand i.e. award of degree certificates immediately after the course. This is a very

simple demand and immediately it should be considered. In some other Conference, they submitted a Memorandum to the Director of Medical Services. He accepted one of the points. He hinted the possibility of increase of monthly allowance. Even at this time, it is still under consideration. What action are you going to take on these matters?

Sri Mohd. Ibrahim Ali Ansari :—Still they are under consideration. The way out to meet the difficulties is funds...

Sri V. Srikrishna :—What about other demand where there is no financial commitment?

Sri Mohd. Ibrahim Ali Ansari :—That we will take up.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అన్సారిగారు హెల్త్ మినిష్టరుగా వున్నంత కాలం ఫైనాన్షియల్ డిఫికల్టి తీరదు. నేను గాంధి హాస్పిటల్‌కు సంబంధించి చెబుతున్నాను. ఒక్క రూమ్ వుంది. చాలామంది క్రింద పడుకుంటున్నారు. ఆడపిల్లలకు రెండు బెడ్స్ మాత్రమే వున్నాయి. మంత్రిగారు అలా సమాధానం చెబితే ఎలా?

Sri Mohd. Ibrahim Ali Ansari : -It is unfortunate to say, Sir. We need funds. As our Hon'ble Members say I am one of those who always say that there are no funds. డబ్బులేదు. ఏమిచేయాలి?

### NUMBER OF DEPUTY SUPERINTENDENTS OF POLICE BELONGING TO SCHEDULED CASTES

517—

* 364 Q. —Sri O. Venkata Subbaiah :—Will the hon. Minister for Home be pleased to state:

(a) the number of Deputy Superintendents of Police in Andhra Pradesh who belong to Scheduled Castes as on 1-4-72, and

(b) the number of Deputy Superintendents who were taken by direct recruitment and among them how many belong to Scheduled Castes?

The Minister for Home (Sri V. Krishnamurthy Naidu) :—(a) Six.

(b) Fifty two Deputy Superintendents belonging to Category-III were recruited direct and out of them, six belong to Scheduled Caste.

శ్రీ వెంకటసుబ్బయ్య (వెంకటగిరి) :—డైరెక్టు రిక్రూట్‌మెంట్‌లో 15% రిజర్వేషన్ అబ్జర్వ్ చేయబడిందా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—15% అని లేదు. There is a circle for this. According to the circle, the recruitment has been made and among them six belong to Scheduled Caste.

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ (భువనగిరి) :—బ్యాక్‌వర్డుక్లాస్ వారిని ఎంతమందిని సెలక్టు చేశారు? వారికి రిజర్వేషన్ ఇంప్లిమెంట్ చేశారా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—రాబోయేవాటికి చూస్తాము.

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజి :—కోర్టు జడ్జిమెంటు వచ్చిందికదా.

Sri V. Krishnamurthy Naidu :—By that time, recruitment was over

శ్రీ వంకా సత్యనారాయణ :—సర్కిల్ ప్రకారం కోటా వారికి ఇవ్వబడిందా ? బ్యాక్ వర్డుక్లాస్ వారికి గతంలో ఇవ్వలేదు. కనుక గతం కోటా కూడా రాబోయేవాటిలో ఇస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—కోటా ప్రకారం షెడ్యూల్డుకాస్టు వారికి వచ్చింది. రాబోయేదానిలో బ్యాక్ వర్డుక్లాస్ వారికి చేయాలనుకొంటున్నాము.

శ్రీ వంకా సత్యనారాయణ :—అప్పుడు ఆయినా వెయిటేజ్ ఇస్తారా ?

Mr. Speaker :—I shall go to the next question.

BORSTAL SCHOOL LIKE COURSES FOR ADULT PRISONERS

518—

* 1247 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Home be pleased to state:

(a) whether there is any proposal with the Government to start Borstal School like Courses for adult prisoners also in the State, and

(b) If so, when they will be started?

Sri V. Krishna Murthy Naidu :—(a) No. Sir.

(b) Does not arise,

SETTING UP OF UNIVERSITY OF AYURVEDA IN THE STATE

519—

* 692 Q.—Sri M. Nagi Reddy : -Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether there are any proposals with the Government to set up an University of Ayurveda in our State, and

(b) if so, when?

The Minister for Endowments (Sri Ch.S.R V.P. Murthy Raju):-

(a) No, Sir.

(b) Does not arise.

ఎ. లేదండి.

బి. ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ యం. నాగిరెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు యూనివర్శిటీ పెట్టడానికిలేదు అంటున్నారు, అయుర్వేదిక్ కాలేజీలు పెట్టారు గుంటూరులో అక్కడక్కడ కాలేజీలు వున్నాయి, ప్రభుత్వము హ్యాండ్ ఓవర్ చేసుకుంటుందంటున్నారు. పిల్లనుల చేర్చుకోవడములేదు. ఆ కాలేజీలు పిల్లలు చదువుకోడానికా మరొకందుకా?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్.వి పి. మూర్తిరాజు :—డబ్బుకొరకు ప్రయత్నము చేస్తున్నాము. రాగానే అది చేస్తాము.

శ్రీ యం. నాగిరెడ్డి :—కాలేజీలను హ్యాండోవర్ చేసుకుంటున్నారు. అక్కడ కాలేజీలు వున్నాయి, వుపాధ్యాయులు వున్నారు. బిల్డింగ్సు వున్నాయి, అద్దెలు ఇస్తున్నారు, ఇంతా చేస్తూ డబ్బులేదంటూ విద్యార్థులను చేర్చుకోవడములేదు. విద్యార్థులు లేకుండా కాలేజీలు ఎందుకు ?

శ్రీ సి.హెచ్.ఎస్.ఆర్.వి పి. మూర్తిరాజు :—విద్యార్థులు లేకుండా కాలేజీలు అవసరము లేదనుకోండి, మనకు విద్యార్థులు వున్నారు, చదువుకునేవారు వున్నారు. ముఖ్యమంత్రిగారు త్వరగా డబ్బుయిస్తే అది త్వరగా చేస్తాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—ఈ ఆయుర్వేదిక్ కాలేజీలు ఎక్కడ వున్నాయి? వీటిని ఏ యూనివర్సిటీస్‌కు ఎఫిలియేట్ చేసి ఉన్నారు? మంత్రిగారు ప్రకటనచేశారు, ఆయుర్వేదిక్ విశ్వవిద్యాలయము విషయము ఆలోచనలో వుందని ప్రకటన చేసినట్లు పత్రికలలో వచ్చింది. అటువంటి ప్రకటన బయట చేసి యిక్కడ కాదు అంటున్నారు, ఇప్పుడు వున్న కాలేజీలను ఏ యూనివర్శిటికి ఎఫిలియేట్ చేసి వున్నారు ?

శ్రీ సి హెచ్ ఎస్ ఆర్ వి పి. మూర్తిరాజు :—ఇప్పుడు వున్నవి, అవి, ఏ ఏరియాలో వున్నవో, ఆ ఏరియా యూనివర్శిటీకి ఎఫిలియేట్ చేయబడినవి. సంస్కృత విశ్వవిద్యాలయము వస్తే దానితోపాటు యిది కలసి వుంటుంది

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, ప్రాచీన భాష సంస్కృతము కాబట్టి సంస్కృత యూనివర్శిటి కావాలని ప్రభుత్వము ఎంతో ఆదుర్దాతో కంగారు పడుతూ వస్తున్నది. ఆయుర్వేదముకూడా ప్రాచీన వైద్యం కాబట్టి దానికొరకు అధిక ప్రాముఖ్యం ఇచ్చి ప్రభుత్వము హెచ్చుగా డబ్బు యిచ్చి అది పెట్టడానికి ప్రయత్నము చేస్తుందా ? దానిపైన శీతకన్ను వేయకుండా వెంటనే ప్రయత్నము చేస్తారా ?

శ్రీ సి హెచ్.ఎస్.ఆర్.వి.పి. మూర్తిరాజు :—నేను చాలా ప్రయత్నము చేస్తున్నాను అట్టి ఫలితము కనబడడములేదు, మీరందరు సహకరించి ముఖ్యమంత్రి గారి నుండి యిప్పిస్తే గట్టిగా పనిచేయడానికి ప్రయత్నము చేస్తాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి (గూడూరు) :—అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డరు, మంత్రిగారు ముఖ్యమంత్రిగారి మంత్రివర్గములో వున్నారు, జాయింటు రెస్పాన్సిబిలిటి ఉంది, అందరు మంత్రులు కలసి బాధ్యత తీసుకొని జవాబుచెప్పాలి, ఏ మంత్రిచెప్పినా, సభ్యులు ముఖ్యమంత్రిగారికి చెబితే, మేము సిఫారసుచేస్తే, ముఖ్యమంత్రిగారు ఆదేశిస్తే వారు చేస్తామంటున్నారు, అటువంటి సమాధానము చెప్పడానికి వీలుందా ?

శ్రీ సి.హెచ్.ఎస్.ఆర్ వి.పి. మూర్తిరాజు :—కావలసినదానికి అభిమానము వున్నవారందరు కలసి ఎక్కువ ప్రెషర్ తెస్తే తొందరగా అవుతుందని చెప్పడంతప్ప మరేమీలేదు.

శ్రీ పి. సత్యనారాయణ :—అంటే వారు చెబుతుంటే ముఖ్యమంత్రిగారు వినడము లేదా ?

శ్రీ సి.హెచ్.ఎస్.ఆర్.వి.పి. మూర్తిరాజు : —నా ఒక్కరికేగాదు సభ్యుల కందరకు సౌకర్యము వుంది, మీ అందరు చెబితే ఫలితము ఎక్కువ వుంటుందని ఆశ.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— ముఖ్యమంత్రిగారికి, శాసనసభ్యులు అందరు రిక్వెస్టు చేయుమని చెప్పడం చాలా హాస్యాస్పదమైన విషయము వారికి ఇచ్చినటు వంటి పోర్టిఫోలియో ఆయుర్వేదిక్, యునాని, హోమియోపతి, ఫండ్సు లేకపోతే యీ పోర్టిఫోలియోను ఎందుకు యాక్సెప్టు చేశారు ?

శ్రీ సి.హెచ్.ఎస్.ఆర్.వి.పి. మూర్తిరాజు : —ఎందుకా ? అనాథగా వుంది గాబట్టి తీసుకొని ప్రయత్నము చేద్దామని.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— వారు యీ పోర్టిఫోలియోను తీసుకొని ఒకటిన్నర సంవత్సరం అయింది, ఇంతవరకు వారు చేసింది ఏమిటో చెప్పగలరా ?

శ్రీ సి.హెచ్.ఎస్.ఆర్.వి.పి. మూర్తిరాజు:—నేను ఎప్పుడు తీసుకున్నది ఏమకు జ్ఞాపకంలేదు, ఒక సంవత్సరం ఆగండి దానిసంగతి తేలుస్తాను, ఇప్పుడు డబ్బులేదు, అంతకంటే చేయడానికి అవకాశములేదు, డబ్బుకొరకు ప్రయత్నము చేస్తున్నాము, సెంట్రల్ గవర్నమెంటుకు వెళ్ళాము, తప్పకుండా కొత్తమార్గాలు చూస్తున్నాము, కొంత టైము పడుతుంది, మళ్ళీ యీ రోజుల్లో అడగండి, ఎంత చేశామో చెబుతాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఎప్పుడు ఏ సమస్య తీసుకువచ్చినా ప్రతి మినిస్టరుగారు డబ్బులేదు డబ్బులేదు అని చెబుతూ వారిజీతాలు వారు తీసుకుంటు న్నారు, టి.ఏ. లు తీసుకుంటున్నారు, ఇక్కడ సమస్యలు వచ్చినప్పుడు డబ్బులేదంటే, ఎందుకు ఆ పోర్టిఫోలియో తీసుకోవాలి ?

శ్రీ సి.హెచ్.ఎస్.ఆర్.వి.పి. మూర్తిరాజు :—జీతము తీసుకోవడము మీరు మానివేస్తే మేము మానివేస్తాము.

శ్రీ కొండా లక్ష్మణబాపూజి :—డబ్బుకొరకు ఏమి స్కీము ప్రిపేరు చేశారు ? ఎన్ని కాలేజీలు వున్నాయి ? ఎంతమంది విద్యార్థులు వున్నారు ? ఎంత డబ్బు కావాలని కోరారు ? సెంట్రల్ గవర్నమెంటుకు రిప్రజంటు చేశామన్నారు, ఎంత డబ్బు కోరారు ? స్టేటు గవర్నమెంటు నుండి ఎంతడబ్బు కోరారు ? మీ స్కీములో డబ్బు యిన్వాల్వమెంటు ఎంత వుంది ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు : —స్టేటు గవర్నమెంటు నుండి యీ సంవత్సరము ఒక కోటి 66 లక్షలు రూపాయిలు కావాలని అడిగాము, ఎంతవరకు వీలు వుందో పరిశీలించబడుతోంది........

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజి :—మొన్నటి బడ్జెటులో లేదా ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—లేదు.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ :—సెంట్రలు గవర్నమెంటు నుండి ఏమి కోరారు ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—ప్రత్యేకంగా దానికి ఒక కౌన్సిల్ వుండి, సప్పిడికొరకు స్పెషల్ స్కీము తయారు అయింది, కమిటీ వుంది, రెండు మాసాలలో ఆ కమిటీ యొక్క తీర్మానము అవుతుంది. దాని తరువాత డీటేల్స్ చెప్పడానికి వీలుంటుంది.

శ్రీ సి. వి. కె. రావు :—ఆయుర్వేద యూనివర్సిటి పెడుతారా అంటే సంస్కృత యూనివర్సిటి వస్తుంది గాబట్టి దానితోపాటుగా యిది వస్తుందంటున్నారు, తాటిచెట్టు ఎందుకు ఎక్కావు అంటే దూడ గడ్డికి అన్నట్లుగా వుంది. యిది, ఆయుర్వేదములో, వేదము అని వున్నందుకు యీ సంస్కృతముతో లింక్ పెట్టటము జరుగుతున్నదా ?

శ్రీ సి. హెచ్. ఎస్. వి. పి. మూర్తిరాజు :—తమరికి తెలియదేమో, ఆయుర్వేదాన్ని పంచమ వేదమన్నారు, నాలుగు వేదాలతో, యిది అయిదవ వేదము కాబట్టి అవసరము వస్తే కలుపవలసి వుంటుంది.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :—అధ్యక్షా, నిజాము కాలములో ఆయుర్వేదాన్ని పోషిస్తూ వుండేవారు, యీ కాలములో అట్లా పోషించే పరిస్థితి లేకపోతే చాలా హాస్యాస్పదంగా వుంటుంది. ప్రభుత్వము దివాళా తీసిందని చెబుతున్నారు గాబట్టి ఎండోమెంట్సు ఫండ్సు కొంత కేటాయించి దీని క్రింద ఎందుకు ఖర్చు పెట్టకూడదు ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—పెట్టాలనే వుద్దేశము, ఆ యాక్టులో మార్పు చేసిన తరువాత చూద్దాము.

శ్రీ కె. రంగదాసు :— 24 నుండి మళ్లీ సమావేశము అవుతున్నాముగదా, యీ లోపల దానిని తక్షణమే మార్చడానికి ఆలోచిస్తారా ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—ఆ యాక్టులో సవరణలు చేయడానికి కొంత టైము పడుతుంది. ఆ మార్పులు జరిగిన తరువాత తప్పకుండా చేస్తాము.

శ్రీ యం. నాగిరెడ్డి :—మంత్రిగారు ఆర్థిక లోపమువల్ల చేయలేకపోతున్నామని చెబుతున్నారు. ఆర్థిక మంత్రి భగవంతరావుగారిని అడిగితే, నాకు తెలియదు, ఆ భగవంతుడిని అడుగుమని చెబుతున్నారు, ఆ భగవంతుడు, వెంకటేశ్వరస్వామి మీ క్రింద వున్నాడు గాబట్టి అక్కడి నుండి డబ్బు తీసుకొని దీనికొరకు ఖర్చు పెట్టకూడదా ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—చేయడానికి అభ్యంతరము లేదు. యాక్టులో మార్పులు చేసిన తరువాత చేద్దాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—యూనివర్సిటి అనేది గాకుండా దాని కరిక్యులం వుంది. శుద్ధ ఆయుర్వేదం అని శుద్ధ బాదస్తంగా చెప్పారు, ఆయుర్వేదాన్ని మాడర్నైజ్ చేయమనికి కొన్ని సూచనలు వచ్చాయి, సెంట్రల్ గవర్నమెంటు అడ్వైజర్‌గా,

దేశీయ వైద్యానికి సంబంధించి వున్న కురూప్ అనే ఆయన అధ్యక్షతని కమిటీ వేస్తే దీనిని ఎట్లా మాడర్నైయిజ్ చేయాలి, డయగ్నొసిస్. యాంటిబయటిక్స్‌కు సంబంధించి ఎట్లా డెవలప్ చేయాలనే దాని గురించి సూచనలు చేశారు, ఆ సూచనలను మనము యింట్రడ్యూస్ చేయాలని చూస్తున్నాము. 68 నుండి చేశారు. అంతకుముందు యీ అవకాశాలు లేకుండా ఎంతోమంది గ్రాడ్యుయేట్స్ అయిపోయినారు. మరి వారు పనికి రాకుండా పోతారా? లేక మళ్లీ వారికి ఏదైనా అవకాశము కల్పిస్తారా?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—మాడర్న్ మెథడ్స్ గాకుండా యింకా ఎక్కువ అభివృద్ధి చేయాలని వుంది. అది తీసుకునేవారికి కావాలంటే, వారికి వున్నటువంటి కష్టాలను తెలుసుకొని స్పెషల్ ట్రేనింగ్ యిచ్చి ఆయుర్వేదాన్ని ప్రత్యేకంగా డెవలప్ చేయాలని వుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—నా ప్రశ్న అది గాదు, వారు వేగ్‌గా చెబుతున్నారు.

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—వేగ్‌గా చెప్పడం లేదు, వారికి అనుభవం లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—నాకు అనుభవము లేకపోయినా మీ కంటె ఎక్కువ అనుభవము వున్నవారు మీలాంటివారు అందరు రిప్రజంటు చేసిన తరువాత మెల్కోటే కమిటీని వేశారు, సెంట్రల్ గవర్నమెంటులో కురూప్ కమిటిని వేసి విచారించుచున్నారు. వారు కొన్ని సూచనలు చేశారు, మాడర్న్ మెథడ్స్‌ను లింకప్ చేస్తూ, డయాగ్నిసిస్, యాంటిబయటిక్స్‌కు సంబంధించి....అందుకని అదివరకు వున్న వేయిమందికి—కొత్తది యింట్రడ్యూస్ చేసింది—అవకాశము కల్పిస్తారా?

శ్రీ సి. హెచ్. యస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—ఇప్పుడు చెప్పడానికి వీలు కాదు. అంటిబయాటిక్స్‌కు సంబంధించి ఎమర్జెంటుగా చేయాలంటేకాదు. యీ మాడరన్ మెథడ్స్ అన్ని ఒకటిగా ట్రీట్ చేయాలి. ఆయుర్వేదాన్ని ఇంకొకదానిలో కలపడం వీలుకాదు.

### EXPERIMENT ON THE BIRTH OF MALE CHILDREN

520—

* 942 Q.—Sri Vanka Satyanarayana:—Will the hon. Minister for Endowments be pleased to state:

(a) whether an experiment has been conducted by the Government Ayurvedic College and Hospital on a herb which would ensure a male child;

(b) what are the results; and

(c) whether another experiment is being undertaken on a herb which would ensure a female child?

Sri Ch. S. R. V. P. Murthi Raju :—(a) Yes, Sir.

(b) The experiment has been undertaken from February, 1972 only. It will take several months before the results become available.

(c) No, Sir.

ఇది ఒక మగపిల్లలు పుడతారనేకాదు మగ ఆడ పిల్లలగురించి ఉంది. ఆరు సంవత్సరాలనుంచి పిల్లలు లేనివారికి 18 సంవత్సరాల నుంచి పిల్లలు లేనివారికి ఎక్స్‌పెరిమెంటుగా చేస్తున్నారు.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజి :—ఎంతమందిపయిన ప్రయోగాలు చేశారు? ఆంధ్రలో ఎక్స్‌పెరిమెంటు చేశారా ఎంతమందిపయిన చేశారు? వివరాలు చెప్పండి. యీ ఎక్స్‌పెరిమెంటు పూర్తయిందా?

శ్రీ సి. హెచ్. యస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—నలుగురిపయిన మాత్రమే ఎక్స్‌పెరిమెంట్సు చేశారు. ఇంకా ఎక్స్‌పెరిమెంట్సు పూర్తి కాలేదు.

శ్రీ యం. నాగిరెడ్డి :—దేవాదాయ శాఖామాత్యులకు పిల్లలు లేరుకదా. వారు ప్రయోగము చేసి చూచారా?

శ్రీ సి. హెచ్. యస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—పిల్లలు ఉన్నవారి బాధలు చూచి నేను కూడా బాధపడదలచుకోలేదు.

శ్రీ డి. వెంకటేశం :—యీ ప్రయోగమునకు ఎంత ఖర్చు చేశారు? అమెరికాలో బెబి పాకెట్సు అమ్ముతున్నారు. అటువంటి పాకెట్సు తెప్పించి చూస్తారా ఇక్కడ కూడా? అట్లాగ అమెరికానుంచి బెబి పాకెట్సు తెప్పిస్తే అక్కడకు ఇక్కడకు ఉన్న వ్యత్యాసములు తెలుసుకోవచ్చుకదా?

శ్రీ సి. హెచ్. యస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—అలాగ వీలుకాదు.

శ్రీ సి. వి. కె. రావు :—ఆ ఎక్స్‌పెరిమెంటువలన మగపిల్లలే ఎందుకు పుడతారు?

శ్రీ సి. హెచ్. యస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—ఆస్తిలో వాటా పంచుకోడానికి పుడతారండి.

PAY AND ALLOWANCES TO THE RURAL MEDICAL PRACTITIONERS

521—

* 320 Q.—Sri Nallapareddy Srinivasulu Reddy:—Will the hon Minister for Endowments be pleased to state

(a) whether there is any proposal to give pay and allowance instead of subsidy to the Rural Medical Practitioners working in the subsidised Rural Ayurvedic Dispensaries and non-subsidised Rural Ayurvedic Dispensaries; and

(b) whether there is any proposal to regularise the services of Rural Medical Practitioners?

Sri Ch. S. R. V. P. Murthi Raju:—(a) No, Sir

(b) No, Sir.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : యస్. ఆర్. ఎ. నాన్, యస్ ఆర్. ఎ డిస్‌పెన్సరీస్‌లో పనిచేస్తున్న ఆర్.యం.ఒ.స్.కు 120 రూ.లు సబ్సిడి ఇస్తున్నారు. వారి సర్వీసెస్ రెగ్యులరైజు చేయడములేదు. ఎప్పుడు పడితే అప్పుడు వారిని తీసు

చేస్తున్నారు. అలాగ చేయడం న్యాయంకాదు. అటువంటి ఉద్యోగాలు మరెక్కడా లేవు. వారి సర్వీసెస్ రెగ్యులరైజు చేసి వారికి పే ఫిక్సుచేసి ఇంక్రిమెంటులు వచ్చేట్లుగా ఏర్పాటుచేసి వారి ఉద్యోగాలు ఇతర ఉద్యోగాలతో సమానంగా ట్రీట్ చేస్తారా ?

శ్రీ సి.హెచ్.యస్.ఆర్.వి.పి. మూర్తిరాజు :—అటువంటి పరిస్థితి ఇప్పుడు లేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఇటువంటి వారు 25 మంది ఉన్నారు. మెటర్నటీ అసిస్టెంటుకు 70 రూ.లు సబ్సిడిగా ఇస్తున్నారు. సమితులలో ఎక్కువగా జీతాలు వస్తున్నాయి. తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను

శ్రీ సి. హెచ్. యస్. ఆర్. వి. పి. మూర్తిరాజు : —డబ్బు లేదు మనకు ఆయుర్వేదిక్‌కు సంబంధించిన వారినందరనూ రెగ్యులరైజు చేయాలంటే మనకున్న జనాభా అంతా చాలదు.

TAKING POSSESSION OF LAND BY FOREST DEPARTMENT IN TANDUR VILLAGE SIVAR

522—

* 1159 Q. Srimathi J. Eswari Bai :—Will the hon. Minister for Forests be pleased to state :

Whether the Forest Department took possession of two hundred acres of land fit for cultivation situated in Tandur Village Sivar, in Yellareddy Taluq without any notification ?

The Minister for Forests (Sri S. Suryanarayana Raju) :—No Sir.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—లేదండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—లేదండి అంటున్నారు. ఆయనకు తెలియదేమో. నేను స్థానిక యం యల్.ఎ.ను. తాండూరులో 200 ఎకరాలు ఉంది. 68—69 లో ఫారెస్టువారు ఫోర్సుబుల్‌గా ఆక్యుపై చేశారు. ఈ విషయం మేముకూడా వ్రాశాము. లేదంటున్నారు. తెలియకుండా జవాబు చెబుతున్నారా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—నాకు తెలియకపోవడం కాదు. వారికే తెలియదు. ఎల్లారెడ్డి తాలూకా తాండూరు 47 ఎ బి. భూమి ఫారెస్టుగా మార్చారు. మొత్తం 400 ఎకరాలుంది. 55 ఫసలీలో 2వ హైద్రాబాదు చట్టంక్రింద ఉన్నదానిలో సర్వేనెంబరు 86లో ప్రభుత్వ భూమి 379 ఎకరాలు తాండూరులో ఉంది. అదికూడ పోరంబోకు భూమి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—సర్వే నెంబరు 86 తాండూరులో 200 ఎకరాలుంది అది తీసుకున్నారు. మేము ప్రభుత్వమునకు చెప్పాము. నోటీసుకూడా ఇవ్వలేదు ఫోర్సుగా తీసుకున్నారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—1947 లో చేసింది. ఇప్పటికీ వారు తెలుసుకోలేదు. ఇప్పుడు చేశామంటున్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మంత్రిగారు మరొకసారి తెలుసుకుని చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :—మీరు వారికి వ్రాయండి.

SURVEY ON LIVING CONDITIONS OF RICKSHAW WORKERS

523—

* 469 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Labour be pleased to state :

(a) whether any survey on the living conditions and nature of duties of rickshaw workers has recently been conducted in Hyderabad;

(b) if so, what are the details that came to light through the said survey ; and

(c) the steps being taken by the Government to check the unbearable conditions of rickhaw workers ?

The Minister for Labour (S. Anjaiah) : –(a) Government have not conducted any survey on the living conditions and nature of duties of the rickshaw workers.

(b) & (c) Does not arise.

శ్రీ యం. నాగిరెడ్డి :—రిక్షా వారి పరిస్థితి పైన హైద్రాబాదు సికింద్రాబాదు పట్టణాలలో మొత్తం సర్వే చేశారని, రిపోర్టుకూడా ఇచ్చారని పత్రికలలో వచ్చింది. వారి రిపోర్టు ఇచ్చారా? సర్వే జరుపుతారా?

Sri T. Anjaiah: The correspondent of 'The Indian Express", is believed to have conducted the survey on his own. No assistance by the Police was given to him.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :—ఈ రిక్షావారి వృత్తి మర్యాదగా లేదు. ఆ వృత్తి అబాలిష్ చేసి వారికి వేరే జీవనోపాధి కల్పిస్తారా?

శ్రీ టి. అంజయ్య :—యీ ప్రశ్న హోం డిపార్టుమెంటుకు సంబంధించినది. లైసెన్సులు వారు ఇస్తారు. మాకు లేబర్ డిపార్టుమెంటుకు సంబంధంలేదు.

CLUSTER SCHEME FOR SULLURPET TALUQ

524 —

* 810 Q.—Sri Nallapareddy Srinivasul Reddy :—Will the hon. Minister for Power and Woman Welfare be pleased to state :

(a) whethere there is any proposal for the extension of electricity to villages in Sullurpet tuluk, Nellore District under Cluster Scheme ;

(b) when the said cluster scheme will be sanctioned ;

(c) the number of village which will be supplied with elctricity under the cluster scheme ; and

(d) the estimated expenditure for the said scheme ?

The Minister for Home deputised the Minister for Power and answerd the question (Sri Krishna Murthy Naidu) :—(a) Yes, Sir.

(b) The cluster scheme formulated for Sullurpet taluk, Nellore district has been forwarded to the Rural Electrification Corporation for sanction of loan assistance. But the Rural Electrification

Corporation wanted the scheme revised adopting the latest norms fixed by them. The scheme is being revised accordingly.

c)
and According to originally formulated scheme, there are
(b) 51 villages and the estimated expenditure is Rs. 42.41 lakhs.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—అధ్యక్షా, ఇప్పటివరకు క్లస్టర్సు స్కీమ్సుకు నూటికి నూరు పంతులు గ్రాంటు ఇచ్చి చేయిస్తూవచ్చారు. ఇప్పుడు సూల్లూరుపేటకు నూటికి 20 రు.లు రైతునుంచి లోన్ కోరుతున్నట్లు తెలిసింది. ఇది యదార్థమేనా? దానికి కారణం ఏమిటి?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—యదార్థమే అధ్యక్షా. మనది అడ్వాన్సుడు స్టేట్‌గా నిర్ణయం చేసారు. అటువంటి స్టేట్‌లో ఏదైనా ఒక జిల్లాకు చేసిన తరువాత రెండవ జిల్లాకు చేయమంటే ఈ ప్రొసిజరు అడాప్టు చేస్తారు. 50% వారు ఇస్తారు. తరువాత 20% ఈ కార్పొరేషను మాచింగు గ్రాంటు క్రింద ఇస్తుంది. 40% లోన్ బాండ్సు క్రింద రైతులు కట్టాలి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—ప్రభుత్వానికి అది నాన్ డెల్టా ప్రాంతమని బాగా తెలుసు. ఏ పరిస్థితులలోను నూటికి 40 రు.లు కాదు కదా 20 రు.లు అక్కడి రైతులు కట్టలేరు. ఈ 51 విలేజెస్ ఏ విధంగా ఎలక్ట్రిఫై చేయాలని అనుకున్నారు ఈ లోన్ ఇన్‌సిస్టు చేస్తూ. దానిని పునరాలోచన చేసి అన్ని తాలూకాలకు క్లస్టర్సు స్కీమ్సు క్రింద ఏ విధంగా 100% గ్రాంట్సు ఇస్తున్నారో ఆ విధంగా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—లాభంలేదు.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, ఈ లోన్ గ్రాంట్సు బేసిస్ మీద సెంట్రల్ గవర్నమెంటు ఎప్పటినుంచి చేస్తున్నది? ఇదివరకు క్లస్టర్సు స్కీము క్రింద చేసి నటువంటి స్కీమ్సు అన్నిచూడగా పూర్తిగా సెంట్రల్ గవర్నమెంటు వారి ఫండ్సుతో చేస్తూ వచ్చాము.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—అది లోన్ స్కీమే ఇది లోన్ స్కీమే.

Sri D. Venkatesam :—Why are you insisting on 20% of the loan should be advanced by ryots? అది ఎప్పటినుంచి ఇన్‌సిస్టు చేస్తున్నారు?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—బాండ్సు తీసుకొన్న తరువాతనే 20% మాచింగు గ్రాంటు కార్పొరేషను ఇస్తుంది. తరువాత 50% ఇస్తుంది.

మిస్టర్ స్పీకర్ :—అది ఎప్పటినుంచి అమలులోకి వచ్చింది?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—1969–70 వ సంవత్సరంలోనే వచ్చింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—గవర్నమెంటు సబ్సిడైజు చేస్తుందా? ప్రభుత్వమే లోన్ క్రింద ఇస్తుందా?

(ఆన్సరు లేదు)

ACCUMULATION OF SCRAP MICA IN NELLORE DISTRICT

525—

* 1510-O-Q.—Sri Nallapareddi Sreenivasul Reddy:—Will the hon. Minister for Technical Education be pleased to state:

(a) whether it is a fact that huge quantities of scrap mica have accumulated with the Mica Mine Owners of Nellore District;

(b) whether the State Trading Corporation will purchase the accumulated stocks of scrap mica in Nellore District;

(c) whether the Government will consider to start a Mica Powder Factory on large scale at Gudur so as to enable to use the scrap mica as raw material; and

(d) whether the Government of Andhra Pradesh will pursuade the Central Government to reduce the floor price of scrap mica as the foreign buyers are not coming forward to purchase the accumulated stocks?

The Minister for Technical Education (Sri A. Madan Mohan):—

(a) Yes, Sir.

(b) No, Sir.

(c) The matter is receiving attention of the Government.

(d) Yes, Sir, the matter is under correspondence with the Government of India.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో స్క్రాప్ మైకా అంచనాకాని స్టాక్ నిలిచిపోయి ఉన్నాయి. దీనివల్ల ఆర్థికం వ్యాపారంకూడా స్తంభించిపోయే పరిస్థితి వస్తున్నది. ఇది అమ్మకం కానందువల్ల, పెట్టుబడి లేనందువల్ల ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నారు. ఎస్. టి. సి వారు కొనడానికి వీలులేదని మంత్రిగారు చెబుతున్నారు. అటువంటప్పుడు వారి గతి ఏమిటి?

Sri A. Madan Mohan: The State Government has addressed a letter to the Government of India in this regard and the Government of India is considering the matter. It is under the examination of the Government of India.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఇప్పటిది కాదు. చాలాకాలంగా ఉన్నాయి. ఎప్పుడు లెటరు ఎడ్రస్ చేశారు. సమాధానం వచ్చిందా? కనీసం టెలిఫోనులోనైనా సెంట్రల్ గవర్నమెంటును కాన్‌టాక్టు చేస్తారా?

Sri A. Madan Mohan:—This situation has arisen because there has been an increase in the rate from Rs. 220 to 330. The State Government actually constituted a Committee. The Committee, after examining all the matters, has reported to the State Government that the rate which has been fixed at Rs.330 should be reduced to Rs. 220. This matter has been reported to the State Government by the Committee, and the State Government, in its turn, has written to Government of India and actually the Government of India is examining and considering the matter.

శ్రీ డి. వెంకటేశం: — స్టేట్ గవర్నమెంటు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను అడిగిందని అన్నారు. ఆ కమిటీ స్టేట్ గవర్నమెంటుకు ఎప్పుడు రిపోర్టు పంపింది. స్టేట్ మెంటు సెంట్రల్ గవర్నమెంటును ఎప్పుడు కాంటాక్టు చేసింది? What is the total duration that has been taken by this Government to get an answer from the Central Governme t in th's regard?

Sri. A. Madan Mohan:— I do not h ve any information. If the hon. Member put another question I will be able to get that information.

Mr. Speaker:—Questions are over.

## BUSINESS OF THE HOUSE

Mr. Speaker:—I have received notice of an adjournment motion under Rule 63 given notice of Sri Nagi Reddy, Sri Vanka Satyanarayana an Sri V. Sri Krishna, regarding the prevailing drought condition in the State. I am disallowing the adjournment motion and allowing a full day's discussion on the 16th. There will not be any question-hour that day. It is agreed in the Business Advisory Committee that we should have a full day's discussion on the drought condition.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— ఆ ప్రివిలేజ్ మోషను నెక్స్ట్ సెషనులో ఫస్టు డే న తీసుకొంటామని మొన్న చెప్పారు. మేము ఆ రోజు ప్రొసీడింగ్సు కాపీ కావాలని కూడా తమకు అప్లికేషను పెట్టాము. అది ఎప్పుడు తీసుకొంటున్నారు?

Mr. Speaker:—I will see that you get the proceedings. But I myself wanted some more information from the Minister. I had tried to get it but it did not come as yet. I shall see that we get the information and as and when the information comes I shall take it up. Meanwhile I shall see that the proceedings are given to you.

శ్రీ వంకా సత్యనారాయణ :— మన దగ్గర ఉన్నటువంటి ఇన్ఫర్మేషనుతో నో మోటివ్‌తో చేయవచ్చు. మినిష్టర్సు అట్లాగే డిలే చేస్తూ ఉంటారు. ఇది ముఖ్యమైనటువంటి విషయం. అందుచేత తమరుకూడా ఇన్ఫర్మేషను కావాలని, ఆ జి. ఓ. కావాలని కోరారు. ఇప్పటికి 10 రోజులైనా ప్రభుత్వం పంపించలేదంటే ప్రభుత్వానికి చాలా నెగ్లిజెన్సు ఉన్నట్లు కనిపిస్తున్నది. కాబట్టి ఆ మెరిట్సుమీద తమకు డిసైడ్ చేసే అధికారం ఉంది. కాబట్టి అట్లా చేస్తే ఇక ముందునుంచి మంత్రులు జాగ్రత్తగా మీరు అడిగినప్పుడల్లా వారు తీసుకొని వస్తారు.

Mr. Speaker:—I am told of this just now after I came to the seat. I will go through it.

శ్రీ సి. వి. కె. రావు:— ఇందాకా తమకు నోటీసు ఇచ్చాను. తరువాత దాని విషయంలో మంత్రిగారితో కన్సల్టు చేసాను.

శ్రీ టి. హయగ్రీవాచారి:— అద్యక్షా విలేజి డెవలప్‌మెంటు ఆఫీసర్లు 3, 4 రోజులనుంచి ఉపవాసాలు చేస్తున్నారు. నేను వెళ్ళి వారితో మాట్లాడి వారి ఉపవాసాన్ని ఉపసంహరించి వచ్చాను.

శ్రీ సి. వి. కె. రావు: . నిజేజీ దెవలప్‌మెంటు ఆఫీసర్ల డిమాండ్సును అంతకు ముందు గవర్నమెంటు అంగీకరించిందని అంటున్నారు. అయితే దానిమీద చర్చించ దానికి ఏమి ఉంటుంది. ఇమ్మీడియట్‌గా ఇంప్లిమెంటు చేయవచ్చు కదా?

శ్రీ టి. హయగ్రీవాచారి:—అధ్యక్షా అంగీకరించినవి, అంగీకరించనివి చాలా ఇస్యూస్ ఉన్నాయి. అవి అన్నీ వాళ్లతో మాట్లాడినాను. మళ్లీ 16వ తేదీన కూర్చుని మాట్లాడతామని చెప్పాము. మాట్లాడి వారిని సంతృప్తి పరుస్తాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి: వాళ్ల డిమాండ్సును పూర్తి చేయడానికి ఏమి చర్య తీసుకున్నారో స్టేటుమెంటులో కనిపించడంలేదు.

మిస్టర్ స్పీకర్:—మీరు కాల్ అటెన్షను ఇచ్చారు కదా.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:—నేను కాల్ అటెన్షను ఇచ్చాను. తరువాత 341 క్రింద కూడా ఇచ్చాను. మిస్టర్ స్పీకర్ .... .... .... The Minister met those people and the strike was given up. It is better the information is given to the House. In the natural course, your call attention motion will come to the House and there will be full statement on it.

శ్రీ వంకా సత్యనారాయణ:—25 % ఎలక్ట్రిసిటీ కట్ మీద ...

Mr. Sheaker:- The Minister for power is not here. There is a call-attention motion also on that.

శ్రీ వంకా సత్యనారాయణ:—ఈ డ్రాట్ కండిషన్సులో కూడా ..

Mr. Speaker:—You can raise that even on 16th. During the discussion on drought-because that also relates to power being given to the agriculturist. You can raise that then.

శ్రీ వంకా సత్యనారాయణ:—దానికి టైము తీసుకొంటుందేమో. ఈ లోగా సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చే అవకాశాన్ని కూడా మన రాష్ట్ర గవర్నమెంటు వాడుకోవడంలేదు. ఈ సందర్భంలో మనకు వాళ్లు కరంటు ఇస్తామని అన్నారు. అట్లాగే నైవేలీలో కొంత వాటా ఇస్తామని అనడం జరిగింది. అటువంటప్పుడు ప్రభుత్వం తాత్సారం చేస్తే ఎలాగ ? కాబట్టి తక్షణమే దీనిని తీసుకోవలసిన అవసరం ఉంది.

Mr. Speaker:—You can raise it even on the 16th because it relates to power suplpy to agriculturists.

శ్రీ వంకా సత్యనారాయణ:—స్పెసిఫిక్‌గా మంత్రిగారు జవాబు చెప్పారుకదా. What is the position? సెంట్రల్ గవర్నమెంటు దీని విషయంలో యేమి చెబుతుందని ?

Mr. Speaker:—You gave one motion under Rule 341 Just now. I shall send it and if the Minister agrees I shall bring it up on the 16th.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—మొన్న 3వ తేదీన ఆఖరి రోజు సమావేశంలో కర్నూలు డిస్ట్రిక్టు జడ్జి వ్యవహారం ప్రశ్న వచ్చినప్పుడు ఆ ఫైలు తమకు పంపిస్తామని ముఖ్యమంత్రిగారు వాగ్దానము చేశారు. ఆ ఫైలు తమకు

పంపినారా ? అది తమరు చదివినారా.? ఈ టేబిల్ మీద పెట్టాలని నిర్ణయించుకున్నారా? పెట్టకూడదని నిర్ణయించుకున్నారా ? దయచేసి చెపితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:— ఆ ఫైలు నాకు పంపలేదు. నేను యింకా చదవలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి: అది సభాధిక్కారం అవుతుంది. పంపలేదు. అంటే ముఖ్యమంత్రిగారు సభాధిక్కారం చేసినట్లు అవుతుంది.

Mr. Speaker : Immediately it was over I have sent the letter. I think it will come. As soon as I see it I shall tell the House.

Sri Syed Hasan:- Sir, I would like to submit that in the official procedings which I have received, paragraph after paragraph in my speech have been omitted. It is the case in most of the reports I have seen.

Mr. Speaker:—As far as I know except those two words which I said had been removed, not a word had been omitted. I shall take a serious view if it is shown to me in my chamber.

## GOVERNMENT BILL

### THE ANDHRA PRADESH GRAM PANCHAYATS AND PANCHAYAT SAMITHIS AND ZILLA PARISHADS (AMENDMENT) BILL, 1972.

The Minister for Panchayatiraj (Sri T. Hayagrivachary):— I move:

"The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1972, be referred to the Regional Committee, for consideration and report to the Assembly".

Mr. Speaker:—Motion moved.

శ్రీ సి. వి. కె. రావు:— అధ్యక్షా, యిప్పుడు యీ పంచాయతీ సర్పంచ్‌గా ఉండదంకాని, జిల్లాపరిషత్తు ప్రసిడెంటుగా ఉండదంకాని తటస్థిస్తే ఆ సందర్భంలో శాసనసభకుగాని, పార్లమెంటుకుగాని యెన్నిక అయినప్పుడు అది అతను యీ రెండు విడిచిపోయినట్లయితే

"... ..if a person who is elected to, or is holding the office of the Sarpanch or Upa-Sarpanch or becomes a member of either House, of the State Legislature or of Parliament, he shall cease to hold such office, unless within fifteen days from the date of his election, or as the case may be, from the date on which he so becomes such member, he ceases to be a member of either House, of the State Legislature or of Parliament by resignation or otherwise."

"......he shall cease to hold such office, unless within fifteen days from the date of his election, or as the case may be, from the date on which he so becomes such members, he ceases to be a member of either House.. by resignation or otherwise."

అని అన్నారు. ఇదేరీతిగా అది పంచాయితీ సర్పంచ్‌కు సంబంధించినది. ఇక చైర్మన్, వైస్ చైర్మన్ జిల్లా పరిషత్‌కు, అదేరీతిగా పంచాయితీ ప్రెసిడెంట్, వైస్

ప్రెసిడెంటుగా కూడా ఉండడానికి వీలులేదని నివేదిస్తూ యీ అమెండ్‌మెంట్ యొక్క ఉద్దేశ్యం. ఇది సరిగా లేదని నా ఉద్దేశ్యం. ఒక శాసనసభ ఏరియాకు, సాధారణంగా ఒక ఏరియాకు యెన్నిక అయినప్పుడు ఆ ఏరియాలో అక్కడ తాను వున్నటువంటి సమితి అధ్యక్షుడుగా వుండడం సబబుగానే వుంటుందని, ఆ పరిషత్‌కు అధ్యక్షుడుగా వుండడం సబబుగా వుంటుందని భావిస్తున్నాను. పార్లమెంటు సభ్యుడుగా ఉన్నప్పుడు చాలాభాగం ఆ ఏరియాలోను ప్రతినిధిగా వుంటాడు శాసనసభ్యుడుగా, ఒక పార్లమెంటేరియన్‌గా తాను వుండడం తటస్థిస్తుంది. ఆ సందర్భంలో శాసనాలు సంబంధించినంతవరకు అతడు ఆ పార్లమెంటరీ విధానంలో పాల్గొంటాడు. ఒక పంచాయితీకీకాని ఒక పరిషత్‌కు కాని సంబంధించినంతవరకు అతడు కొంతవరకు ఎగ్జిక్యూటివ్ డ్యూటీని నిర్వహిస్తాడు. కనుక తాను ప్రతినిధిగా ఉన్నప్పుడు యే వ్యక్తి వీటికికూడా యీ బాధ్యతలను స్వీకరించాలని అనుకున్నప్పుడు ఆ బాధ్యతలు అతనికి ఒప్పచెప్పడం అతను స్వీకరించి ప్రజలయొక్క మన్నన, ప్రజలయొక్క అనుమతి పొందేటప్పుడు దానిని అంగీకరించడం బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఎందుచేతనంటే ఒక మంత్రిని మనము తీసుకుందాము. దురదృష్టవశాత్తు మంత్రిపదవి ఎన్నుకొనబడినటువంటిదికాదు. అదృష్టవశాత్తు వారు మంత్రులము అయ్యామని అనుకుంటున్నారు. నిజానికి ఆ మంత్రి పదవి లీడర్ చేత నామినేట్ చేయబడినటువంటిది. ఆయన శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు తాను మంత్రిగా ఒక హయ్యస్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా తాను కొన్ని పనులు చేయడానికి సమర్థత కలిగినవారని ఋజువు చేసుకోవడానికి మంత్రికి అవకాశం ఉంది. అదేరీతిగా ఒక పంచాయితీలో పంచాయితీ అధ్యక్షుడుగా వున్నప్పుడు, తాను ఒక ఏరియాకు ఎగ్జిక్యూటివ్ అథారిటీని కొంత పొంది తాను శాసనసభ్యుడుగానే కాకుండా యీ అధికారాన్ని పొందడంకూడా బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఒక శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు తాను శాసనసభలో పాల్గొనడమే కాకుండా, శాసనసభ పరిధి దాటి ఉన్నటువంటిది కాదు కనుక ఒక సమితిలో అధ్యక్షుడుగా, అతను ఆ పదవిని ప్రజల నుండి యెన్నిక అయినప్పుడు యీ పదవికూడా వారికి ఉండడం మంచిదని భావిస్తున్నాను. ఇకపోతే పరిషత్తుకు సంబంధించినంతవరకు ఒక పార్లమెంటేరియన్‌కు ప్రత్యేకం అది ఉండడం మంచిదని భావిస్తున్నాను. కనుక యీ సందర్భంలో దీనిని యేదో తొందరపాటుతో చేశారు అనుకుంటున్నాను. ప్రభుత్వానికి పదవులు పంచిపెట్టడం అలవాటే. ఒకరికి ఒక పదవి యింకొకరికి యింకొక పదవి అనే ధోరణి రీత్యా యిది జరిగింది, కనుక దీనిని ఆలోచించుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడు యీ పంచాయితీరాజ్‌కు సంబంధించినటువంటి అంశాలలో చాలా మార్పులు రావాలని అనుకున్నాము. ఈ సమయంలో ఒక సమగ్రమైన యీ శాసనం చేయడం బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఇది యీ చిల్లరమల్లర తీసుకురావడం ప్రభుత్వం శాసనాలు చేసేటటువంటి దృక్పథంలో చాలా బ్యాంక్ రప్టసీ సంభవించిందని భావిస్తున్నాను. మొన్నటిరోజునే దానికి యేమీ క్లేష్ రాలేదని ఒక ఆర్డరు వేశారు. ఆ ఆర్డరువేసిన మీదట యీ అమెండ్‌మెంట్ ఎట్లాగ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారో నాకు అర్థం కాలేదు, ఆ ఆర్డరు వేసినప్పుడు తమకు అనుమానం కలిగిందేమోనని

[illegible] కూడా అమెండ్ చేస్తే లోన్స్ తీసుకోవడం [illegible] జిల్లా పరిషత్తుకు ప్రత్యేకమైన అధికారాలు కలుగజేయాలి. అందుచేత [illegible] చేస్తున్నామని చెప్పుతున్నారు. కనుక నేను తిరిగి [illegible] సమగ్రమైనటువంటి అమెండ్‌మెంటుతో [illegible] దాగుతుందేమోనని ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ [illegible] రెడ్డి: 1964 లో 59 సమితులు, జిల్లాపరిషత్తుల [illegible] కొన్ని అమెండుమెంట్స్ తీసుకువచ్చి దీనిని సమగ్రమైనటువంటి చట్టంగా మంత్రిగారు [illegible] ఉంచారు మరి అది సమగ్రమైనటువంటి చట్టంగావని [illegible] తర్వాతగాని కనుక్కోలేకపోయినారు 25 వ తేదీ మార్చి [illegible] ఉండి మన పంచాయతిరాజ్ మంత్రిగారికి ఒక ఆలోచన వచ్చింది. ఇది డిఫెక్టివ్ లెజిస్లేషన్ అని 8 సంవత్సరముల తర్వాతగాని కనుక్కోలేక పోయినారు. అంతకన్నా విచారకరమైన విషయం వేరే లేదు. మరి 1954 లో శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, రాజ్యసభ సభ్యులు లోక్‌సభ సభ్యులు సర్పంచ్‌గాగాని, ఉప సర్పంచ్‌గాగాని, సమితి అధ్యక్షుడుగాగాని, ఉపాధ్యక్షుడుగాగాని జిల్లాపరిషత్ అధ్యక్షుడుగాగాని, యెన్నికఅయితే 15 రోజులలోగా ఏదో ఒక పదవి వదులుకోవాలనేది ఆ చట్టంలో పొందుపరచినారు. అందులో సమితి [illegible], జిల్లాపరిషత్తు అధ్యక్షుడు, సర్పంచ్ కాని లెజిస్లేటర్, పార్లమెంటు మెంబర్ [illegible] గురించి [illegible] సైలెంట్‌గా ఉంది. అందులో ఏమీ కనపరచలేదు. [illegible] ఆనాడు 1964 లో యీ ముఖ్యమంత్రిగారే లా మినిస్టర్‌గా ఉండిఉండవచ్చును ఈ డిఫెక్టివ్ లెజిస్లేషన్ చేసింది ఈ ముఖ్యమంత్రిగారే అన్నది మనము ఒప్పుకుతీరాలి. 8 సంవత్సరముల అయినతర్వాత ఉన్నట్లు ఉండి మన స్నేహితులో బంధువులో సమితి అధ్యక్షులుగా ఉండి శాసనసభ్యులు అయినారు. వారు రెండు పదవులు ఏలాలని ఉద్దేశ్యంతో తలచుకున్నప్పుడే కనిపించింది. చేసినటువంటి పొరపాటు చేసినటువంటి శాసనం సమగ్రమైనది కాదుకాని పొరపాటు చేసిన ఉద్దేశ్యం నెరవేరలేదు. ఆ చట్టంలో [illegible] ఉద్దేశం మాత్రం రెండు పదవులు అనుభవించరాదనే ఉద్దేశ్యం నెరవేరలేదని మార్చి 25వ తేదీన జిల్లాపరిషత్ అధ్యక్షులు, సర్పంచ్‌లు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులుగా ఎన్నిక అయినా రాజీనామా చేయనక్కరలేదని ఒక మెమో జారీచేయడం జరిగింది. అంతకుపూర్వం వేదూరి నాగేశ్వరరావుగారు జిల్లాపరిషత్తు అధ్యక్షులుగా వుండి లోక్‌సభ సభ్యులు అయినప్పుడు ఆయనను జిల్లాపరిషత్‌కు రాజీనామా చేయమని ప్రభుత్వమే మేండేటు యిచ్చింది. డి వెంకటేశం, రావిపాటి మహానందగార్లకు కూడా అట్లాగే రాజీనామా చేసితీరాలని డైరెక్షను ఎందుకు ఇచ్చినారు. 8 సంవత్సరాలుగా మీరు యిచ్చిన ఉత్తర్వులు అన్నీకూడా ఈ చట్టానికి వ్యతిరేకంగా వున్నాయికదా ఎందుకు సవరించుకోలేదు. ఈ 8 సంవత్సరాలు పీల్చి పిప్పిచేసినారు. మీరు పెట్టిన చట్టం [illegible] అర్థం కాకుండా 8 సంవత్సరాలు కాలయాపన జరిగింది. సమితి అధ్యక్షులను, జిల్లాపరిషత్తు అధ్యక్షులను, సర్పంచ్‌లను రాజనామా చేయమని మీరు గట్టిగా డైరెక్షను యిచ్చి ఎంతమందిచేతనో రాజీనామాలు చేయించినారు. ఇట్లువం

ఎప్పుడు ఈ ప్రభుత్వంమీద ప్రజలకు ఎలా విశ్వాసం ... 
ఒకరు అనుభవించరాదు అని ఎమెండుమెంటు ...
విషయమే ఆ ఒక్క విషయాన్ని నేను హంసగ్రీవాచారి ...
ఇక ముందు ఎప్పుడైనా శాసనం చేయాలనుకుంటే ప్రదు సమగ్రమైన ...
చట్టాలను తయారుచేయాలని కోరుతున్నాను ముఖ్యమంత్రిగారు ...
వ్యక్తి. ఇంతకుపూర్వం లా మంత్రిగా పన్నుచేసినవారు సమగ్రమైన ...
తయారుచేయాలని కోరుతున్నాను చేసిన పొరపాటును వారు ...
విపన్యాసంలో చింతించాలనికూడా విజ్ఞప్తి చేస్తున్నాను

Sri Ch. Parasuram Naidu (Parvathipuram):—Madam Speaker, this Bill before the House is the result of muddled thinking and confusion of the Government. Some time back they have issued an ordinance which is legally wrong and unsustainable and after such debate in this House for 2 or 3 times Government ... the members of this House requested, that the Advocate General would be called for to enlighten this House on the legal positions involved therein. The Government ... have not done that. On the other hand, in order to ... in order simply to support a wrong which they have done they have come forward with this purposeless measure. It is purposeless because it is already there in the enactment itself that a person who is elected from one office to the other office, i.e., from Presidentship of the Panchayat Samithi to the Membership of the Legislature, he loses the Presidentship of the Panchayat Samithi. That was made clear by me by reading the provisions of law, but they have not brought the Advocate General to this House so that the matters ... and this purposeless measure could have been avoided. It may be said that after all this is an innocuous measure but we are ... to be more accurate and more legal and legislation is to be ... for a particular purpose and a point. As far as the principle of ... measure, I have to state clearly that the Government ... any uniform principle that no person shall hold two offices ... uniform prinicple it should be applicable to all other offices also. There is the local administration unit, viz, the Municipality. In the affairs of the municipality, the legislator can get himself as member of the council and as Chairman. There are equally powerful posts in the co-operative sector, viz., the Presidentship of a Central Bank, the legislator is free to accept it, but this office is more political because the Panchayat Samithi President holds sway over an area over which the legislator has responsibility. This is more dangerous and more difficult; there is an inevitable conflict between the legislator and the Samithi President unless they are relations or close friends. Otherwise normally this sort of conflict comes in. Hence this principle of preventing the legislator from holding of the office of President of the Samithi is not right and proper and it is fraught with risk. Apart from that, I do not know why this legislation should have been brought at this stage. We are told that a comprehensive legislation is going to come and that they are awaiting the report of Mr. Narasimham in the month of September. I have already said that this is purposeless measure. Unfortunately in this House legislations are

being brought for these intermediaries. We have the instance of the legislation regarding the ... of disqualification which was mainly aimed for the benefit of ... This also has a smell of it. It would not be a digression to state that the ... of legislation and particularly the administration of the Panchayat Samithis has already come to a stand-still and so the necessity for strict implementation of the so-called reform of the local administration by the Government should be brought before this House as early as possible and in fact the experience of these years has shown that these intermediary bodies, the Samithis and Zilla Parishads have become more bodies of mischief and damage and various malpractices rather than of service for which they were meant. Therefore the earlier the legislation for reform is brought the better. I plead for the abolition of these intermediaries between the Government and the people and if Panchayati Raj is to be strengthened let the panchayats be strengthened and these intermediate bodies go. Therefore taking a comprehensive view, viewing it from all aspects, this Bill is simply a measure not serving any useful purpose but is something added as waste to the statute book. This should not be the case. Thank you.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, ఈ బిల్లు ప్రస్తుతము తీసుకురావడం అప్రస్తుతమనుకొంటున్నాను. ఎందుకంటే ఈ విషయం గురించి నరసింహంగారి కమిటీ అసలు పంచాయితీరాజ్ వ్యవస్థ ఏ రూపములో ఉండాలి ఎలెక్షన్సు డైరెక్టుగా ఉండాలా లేదా, ఇందులో ఉన్నటువంటి డిఫెక్ట్సు ఏమిటి, ఇవన్నీ అసలు ఎత్తివేయాలా ఉండాలా వీటన్నిటిని గురించి ప్రజాభిప్రాయాన్ని తీసుకొని త్వరలో వారి రిపోర్టు రాబోతున్నది. దానిమీద సమగ్రమైన పంచాయితి చట్టము, అలాగే జిల్లాపరిషత్తుల చట్టము ప్రవేశపెట్టబోతున్నారు. మరి అటువంటప్పుడు, 3 సంవత్సరములవరకు కుంభకర్ణుడిలాగా నిద్రపోయి, మన చట్టములో ఉండే లోపము ఏమిటి అనేది తెలియకుండానే, కొంతమంది చేత బలవంతంగా రాజీనామాలు పెట్టించడం 1, 2 నెలలు ఇంక ఉన్నదనగా మళ్లీ ఈ బిల్లు ప్రవేశపెట్టడం అంటే దానియొక్క ప్రాశస్త్యత నాకు కన్పడడం లేదు. ముఖ్యంగా బిల్లులో ఉన్నటువంటి ఒక ముఖ్య విషయం గురించి మనందరము హర్షించవలసియుంటుంది. అదేమిటంటే, రెండు పదవులు ఉండడానికి వీలులేదనే ప్రిన్సిపుల్. అది చాలా మంచిది, అవసరము కూడాను. ఎందుచేతనంటే, సమాజములో చాలామంది అభిప్రాయము కూడ సెకండరీ ఎడ్యుకేషన్ డెవలప్ కావాలని, పదవులన్నీ కూడ, సమితి ప్రసిడెంటు, పంచాయితీబోర్డు ప్రసిడెంటు పరిషత్తు చెయిర్మెన్, ఎం. ఎల్. ఏ, ఇవన్నీ కూడ మనాపలిగా ఒకే వ్యక్తి కలిగి ఉండడము ఇది ప్రజాస్వామిక నాయకత్వము డెవలప్ చేసుకోడానికి చాలా అడ్డు అని. అందుకోసం ఆ ప్రిన్సిపుల్ మాత్రము చాలా స్వాగతంగా ఉన్నది. కాని దానికి ఇది సరియైన టైము మాత్రము కాదు. అందులో ముఖ్యంగా ఈ పంచాయతీ సమితులు అనేటటువంటివి, నా ఉద్దేశములో, రద్దుచేయాలి.

శ్రీ సి. వి. కె. రావు :—పంచాయితీలు రద్దుచేస్తే మంత్రిగారు ఏమవుతారు?

శ్రీ వి. సత్యనారాయణ :—ఇంకొక పోర్టుఫోలియో ఇస్తారులెండి వారికి. ఈ పంచాయితీ సమితులు రద్దు కావాలనేది జానాభిప్రాయము కూడ. ప్రధానంగా

ఈ పంచాయితీ సమితులకు డబ్బు లేదు మన గవర్నమెంటు డబ్బు ఇచ్చే పరిస్థితిలో లేదు. పైగా, ఈ పంచాయితీ సమితులు వచ్చిన తరువాత, కరప్షన్ అనేది మారుమూలలకు వెళ్ళి పోయిందనేది అందరికి తెలుసు. సర్పంచ్‌లకు డబ్బు ఇచ్చి ఇచ్చి ఏవిధంగా కొనుక్కోవడం జరుగుతున్నాదో అందరికి తెలుసును. ఈవిధంగా గ్రామీణ జీవితము చాలా చిక్కులలో పడిపోతున్నది. దీనికంతకు పంచాయితీ సమితులే కారణము.

శ్రీ సి. వి. కె. రావు :— ఇది ఇందిరాగాంధి సోషలిజం అనేది వారికి జ్ఞాపకము చేస్తున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ :— ఇందిరాగాంధీగారికి ఒక సోషలిజం, సి.వి కె.రావు ఒక సోషలిజం ఉండదు. అలాంటి భ్రమ సి. వి. కె. రావుగారికి ఉంటే, అది పోగొట్టుకొమ్మని కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— మీ దగ్గర ఏమీ నేర్చుకోలేదు.

శ్రీ వి. సత్యనారాయణ :— నేనైనా, మీరైనా, ఒకే సోషలిజం ఉన్నదని చెప్పుతున్నాను. అది మీరు మాకు చెప్పిన పాఠమే. అందుకోసం, ఈ సమితులను రద్దుచేస్తేనే గాని మన గ్రామీణ జీవితము బాగుపడదు. అందుచేత, త్వరలోనే సమితులను రద్దుచేయబోతున్న సమయములో డైరెక్టు ఎలెక్షన్సు పెట్టుకోవచ్చు; ఈ రకమైన తీవ్రమైన మార్పులు రాబోతున్న సందర్భంలో ఇంత హెస్టీగా ఈ బిల్లు తీసుకురావలసిన అవసరంలేదు గనుక దీనిని ఉపసంహరించుకొంటే బాగుంటుందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు :— అధ్యక్షా, ఇదివరకు అందరు చెప్పినట్లుగా ఈ ప్రభుత్వానికి పీస్‌మీల్ లెజిస్లేషన్ అలవాటైపోయింది అంతేకాకుండా ఒక ఆబ్జెక్టివ్ థింకింగ్ అనేది లేకుండా సబ్జెక్టివ్ లెజిస్లేషన్ చేయడం కూడ అలవాటైపోయింది. ఈ అసెంబ్లీలో మొన్ననే రిమూవల్ ఆఫ్ డిస్‌క్వాలిఫికేషన్ ఆఫ్ ది మెంబర్సు ఆ బిల్లులో కూడ చూచినాము అది జయప్రదగారికోసం తీసుకువచ్చినటువంటిదని లోకానికంతకు యెరుకే. అదేవిధంగా ఈనాడు అమెండుమెంట్ బిల్లును పంచాయితీరాజ్‌శాఖామాత్యులు ప్రవేశపెడుతున్నారంటే ఇది కూడ అటువంటి ఉద్దేశంతోనే చేయబడుతున్నది. వారు ఇస్యూచేసినటువంటి మెమొరాండం ఫలితంగానే ఇది వచ్చింది ఈనాడు. గత 8 సంవత్సరాలవరకు కనీసం ఒక మెంబరు, ఒక ఎం. ఎల్. ఎ సమితి ప్రసిడెంటుగా ఉండాలనే ఉద్దేశం లేనప్పుడు, ఈవేళ అటువంటి అవకాశము కల్పిస్తున్నారంటే, వారు త్రవ్విన గోతిలో వారే పడుతున్నారన్నమాట. ఆ మెమొరాండానికి ప్రత్యామ్నాయంగా ఒక అమెండ్‌మెంటు తీసుకురావలసి వచ్చింది. ముఖ్యంగా మన జిల్లా పరిషత్తుల, పంచాయితీ సమితుల ప్రధాన ఉద్దేశము, పరిపాలన వికేంద్రీకరణ చేసుకొని తద్వారా పరిపాలనా సౌలభ్యము కలుగజేసుకొని ప్రజలకు సౌకర్యాలు కలుగజేయాలనే టటువంటి ఆ ఆలోచనలన్నింటిని నమ్ముచేసి ఈ ప్రభుత్వము ఈవేళ పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్తుల ద్వారా మన ప్రజలకు

సౌకర్యము జరగడం లేదు, అది మా బాధ్యత కాదు, ఇన్ని సంవత్సరాల పరిపాలనతో మాకు సంబంధంలేదు, ఈవేళ ఉద్ధరిస్తున్నామని అనుకోవడం భ్రమ. ఆ భ్రమను కల్పించడం అంతకంటే లౌకికము అనుపించుకోదు. అంతేకాకుండా, ఒక ప్రక్కన ఈ పంచాయితీసమితులు, ఈ జిల్లా పరిషత్తులు. ఇవి అటానమస్ బాడీసు, వీటిలో వీలైనంతవరకు న్యాయమైన పరిపాలనా సౌలభ్యము కలుగజేయాలి. అక్కడ ప్రభుత్వం యొక్క ఇంటర్ ఫియరెన్సు లేకుండాచేయాలనేటటువంటి దృక్పథము, ఆలోచన ఉంటున్నప్పుడు, మరొక ప్రక్క ఈవిధంగా ఆ కార్యక్రమాన్ని వమ్ము చేసి పి ఎల్. డబ్ల్యుస్. నుంచి టీచర్సువరకు ట్రాన్సఫర్సు చేయించడానికి ఈ ప్రభుత్వము జోక్యము చేసుకొంటున్నారు. అంతేకాకుండా రేపు వీటన్నింటిని నరసింహంగారి కమిటీ కూలంకషంగా పరిశీలించి, ఆలోచించి రిపోర్టు ఇస్తున్నది. దానికి అనుగుణంగా మార్పులు తీసుకురావాలి అనేటటువంటి పరిస్థితులలో, ఎలెక్షన్సులో కరప్షన్ లేకుండా చేయడానికి ఏమి చేయాలి అనేటటువంటి ఆలోచన చేసే సందర్భంలో ఈ అమెండ్ మెంటు తీసుకురావడం, ఈ సమితుల, జిల్లాపరిషత్తుల అడ్మినిస్ట్రేషన్ లో కూడ రోజు రోజుకు ఇంటర్ ఫియరెన్సు కావడం బాగలేదు. టీచర్సు ట్రాన్సఫర్సు విషయంలో జిల్లాపరిషత్తు ఛేయిర్మెన్లనుంచి సమితి ప్రెసిడెంట్సునుంచి పవర్సు ఎందుకు తీసుకోవలసి వచ్చింది? ఇది ఆబ్జెక్టివ్ తింకింగా, సబ్జెక్టివ్ తింకింగా ఒక ప్రక్క మేము దీనిని పరిశీలించి ఒక లెజిస్లేషన్ తెస్తామని చెప్పుతూ, మరొక ప్రక్క ఈవేళ మాకు అధికారం వచ్చింది, మా ఇష్టులకు అనుకూలమైనటు వంటి వ్యక్తులు అక్కడ లేరు, వాళ్ళు ఏవిధంగాను అక్కడ తోక ఆడించకుండా చేయాలనేది మీ ప్రయత్నం కాదా? ఇటువంటి ఆలోచన ద్వారా మీరు ఏవిధంగా న్యాయము చేస్తారు, ఏ విధంగా అడ్మినిస్ట్రేషన్ లో కాన్ఫిడెన్సు కలుగజేస్తారని అడుగుతున్నాను. అదేవిధంగా ఈవేళ ప్రత్యేకంగా ఈ పంచాయితీ సమితులలోను, జిల్లా పరిషత్తులలోను ఒక దయార్కీ క్రియేట్ చేశారు. పూర్వము ఫ్యూడల్ గవర్నమెంట్ రెప్రజెంటెటివ్సువలె ఈవేళ కలెక్టర్సును తయారుచేస్తున్నారు. ఇది మంచిదికాదు. ఈ పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు విధానంలో సరియైన మార్పులు తీసుకు వచ్చినప్పుడు, అక్కడ ఉండేటటువంటి ఎలెక్టెడ్ వ్యక్తులకు సరియైన పదవులు, అధికారాలు వచ్చేటట్లుగా, ఈ పంచాయితీ పరిపాలనకు సరియైన గౌరవము, మర్యాద వచ్చేటటువంటి పద్ధతిలో ఆలోచించాలి గాని ఈవిధంగా డయార్కీ అడ్మినిస్ట్రేషన్ క్రియేట్ చేయడం మంచిదికాదు; అవిధంగా కాన్ఫిడెన్సు లేకుండాచేయడం మంచిది కాదు. ఎక్కడైనా ఎవరైనా అధికారాలు దుర్వినియోగము చేస్తే వారిని రిమూవ్ చేయడానికి, వారిమీద యాక్షన్ తీసుకోడానికి అధికారము ఉన్నది. అటువంటప్పుడు వాటన్నింటిని విస్మరించి, కేవలము మీయొక్క విమ్సు అండ్ ఫేన్సీస్ నడవడంలేదని ఈవేళ లెజిస్లేషన్ ద్వారా మార్పు తెస్తామని చెప్పడంవలన పబ్లిక్ కాన్ఫిడెన్సు రాదు. అంతేకాకుండా ఒక అలవాటుకు పడినటువంటి వ్యవస్థను మార్పు చేసేటప్పుడు దాని పర్యవసానంగా వచ్చేటటువంటి కాంప్లికేషన్సు, ప్రజల సౌకర్యాలు అవేవీ ఆలోచించకుండా ఈనాడు, ఇంత హేస్టీగా ఇటువంటి అమెండ్ మెంటు తీసుకురావడం సరియైనది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి పాలవెల్లి (చోడవరం) :— పంచాయితీరాజ్ శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఏదైనా ఒక డిఫెక్టు లెజిస్లేషన్‌లో ఉన్నదని తెలుసుకొన్న తరువాత ఆ డిఫెక్టును సరిచేయడానికి ప్రయత్నం చేయడం అనేది చాల మంచి విషయం, గొప్ప విషయం. కాని 8 సంవత్సరాలు కనుక్కోలేదు, యిప్పుడు కనుక్కొన్నారు, యిది భావ్యమా అంటే సమంజసంగా లేదు. ఎప్పుడు కనుక్కొన్నా డిఫెక్టు డిఫెక్టే. ఆ డిఫెక్టును మార్చుకోవలసిన అవసరం ఉన్నది. ఈ బిల్లు చాల సింపిల్. చర్చించవలసిన అవసరం లేదు. ఒక రకమైన వెసులుబాటును కలిగించే బిల్లు కాబట్టి దీనిని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. నరసింహంగారి రిపోర్టు కొరకు ఎదురుచూస్తున్నాము. ఆ రిపోర్టు వచ్చిన తరువాత సమగ్రమైన చట్టం చేసుకుంటాము ఆ సందర్భంలో ఇది ఎందుకు తీసుకురావాలి అనేదానికి తావులేదని అభిప్రాయపడుతున్నాను. ఇప్పుడు ఉన్నలోటును సవరించాలి అనేది ఈ యాక్టుకు సంబంధించిన విషయం. ఈ రాష్ట్రంలో పంచాయితీల తాలూకు భవిష్యత్ ఎలా ఉండాలి, పంచాయితి సమితులు ఎలా వ్యవహరించాలి అనే దానిమీద మనదృష్టి కేంద్రీకరించి సమగ్రమైన బిల్లును తీసుకువచ్చేదానికి తొందరలో చర్యలు తీసుకోవలసిందిగా పంచాయితీరాజ్ శాఖామాత్యులను అర్థిస్తున్నాను. ఈ వ్యవస్థలో ఈ మధ్యకాలంలో కొన్ని తొందరపాటు చర్యలు సమితి అధ్యక్షులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు చేస్తున్నారు. చాల అన్యాయంగా అక్రమంగా ఉపాధ్యాయుల బదిలీలు, నిదుల వెచ్చింపులో తొందరపాటు, సాహసం కనిపిస్తున్నది. వీటిని ఆపు చేయించేదానికి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతూ యిది ఉదాత్తమైన విషయం కాబట్టి దీనిని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— అధ్యక్షా, మంత్రిగారు ఈ అమెండ్‌మెంట్ యిప్పటికైనా తీసుకురావడం చాల ముదావహం. ఈ విషయంలో ప్రభుత్వంపై అనేకమైన విమర్శలు సమాజంలో ఉన్న అన్ని వర్గాలనుంచి వచ్చినవి. ఒక రాజ్యంలో ఒక రాజుగారు దగ్గరకు విదేశీయుడు వచ్చి రాజుగారు ఏమి చేస్తున్నారు అని అంటే రాజుగారు చేసిన తప్పులు అన్ని దిద్దుకుంటున్నారు అన్నారట. ఆ విధంగా మన ప్రభుత్వం Quixotic గా హేస్టీ డెసిషన్స్ తీసుకోవడం దానిని రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేయడం వల్ల కొన్ని డెమొక్రాటిక్ వాల్యూస్ దెబ్బతిన్నాయి. ఈ విషయంలో యిప్పటికైనా అమెండ్‌మెంట్ తీసుకువచ్చినందుకు చాల సంతోషం. ముందు ముందు పంచాయితీరాజ్ వ్యవస్థలో కొన్ని మార్పులు తీసుకురావాలవి లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎలక్షన్ సందర్భంలో రోజు రోజుకు విరుద్ధమైన ప్రెస్ బులెటిన్స్ వచ్చినాయి. దానివల్ల అనేకమంది సర్‌పంచ్‌లు, సమితి ప్రెసిడెంట్స్ అందరు అనేక రకాలైన విమర్శలు చేయడం జరిగింది. అటువంటి విమర్శలకు తావు యివ్వకుండా, నిర్మాణాత్మకమైన ఏ లెజిస్లేషన్ తీసుకువచ్చినప్పటికి బయాస్డు ఒపీనియన్‌తో లేకుండా, ప్రభుత్వానికి వ్యతిరేకులు, ప్రతికూలురు అనే దృక్పధం ఉండకుండా, స్వపక్షం, ప్రతిపక్షం అని కాకుండా ఎవరైనప్పటికి all are equal అనే దృక్పధంలో ప్రభుత్వం ఉండడం టూ డెమొక్రాటిక్ అని మనవి చేస్తున్నాను. ఈ పంచాయితీరాజ్ వ్యవస్థను అల్‌మోస్టు రెవెన్యూ ఎంపైర్ క్రింద

తయారు చేస్తున్నారు. Like the Octopus spreading the tentacles. కలెక్టర్స్‌కు రోజు రోజుకు పవర్స్ ఎక్కువ యిస్తున్నారు. ఈ విధంగా చేయడంవల్ల ఒక లెజిస్లేటర్ గాని, ఒక సమితి ప్రెసిడెంట్ గాని కలెక్టరు దగ్గరకు వెళ్ళి తమరు దయచేసి ఈ పని చేయించి పెట్టాలి అని your most obedient servant గా రిక్వెస్టు చేసే పరిస్థితి ఏర్పడిపోతున్నది. కాబట్టి ఆ విధంగా కాకుండా సమితి ప్రెసిడెంట్‌కు, లెజిస్లేటర్‌కు సరైన స్టేటస్ ఉండేలాగా ఈ రెవెన్యూ ఎంపైర్‌కు ఇచ్చే పవర్స్‌ను అన్నీ కర్టెయిల్ చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వెంకటేశం:—అధ్యక్షా, అధికార వికేంద్రీకరణ జరగాలని 1959లో పంచాయితీ సమితి జిల్లా పరిషత్ యాక్ట్ అమలు చేసుకున్నాము. 1959 నుంచి యాక్ట్‌ను అనుసరిస్తూ 61లో అమెండ్‌మెంట్ తెచ్చారు. పంచాయితీ సమితి అధ్యక్షులు అయినటువంటి వారు పంచాయితీ బోర్డు అధ్యక్షులుగా ఉండడానికి వీలు లేదని పంచాయితీ సమితీ అధ్యక్షుడు గాని, పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్ గాని లెజిస్లేటర్‌గా, పార్లమెంట్ మెంబర్ అయినప్పుడు వెంటనే 15 రోజుల లోపల ఏ ఒక్క పదవికి అయినా రాజీనామా చేయాలని 64లో చిత్తు చట్టం తెచ్చారు. మొన్న ఎన్నికలు జరిగిన తరువాత 25-3-72 తేదీన ఒక జి. ఓ. యిచ్చారు. మేము అలా చెప్పలేదు. లెజిస్లేటర్‌గా ఉన్నటువంటి వారు గ్రామ పంచాయితీ ప్రెసిడెంట్ అయితే ఆతను లెజిస్లేటర్ పదవికి రాజీనామా యివ్వాలని చెప్పినాము గాని సమితి ప్రెసిడెంట్, లేకపోతే పంచాయితీ బోర్డు అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు, ఎమ్. ఎల్. ఎ. అయినప్పుడు 15 రోజుల లోపల రాజీనామా చేయవలసిన అవసరం లేదు. అతను కంటిన్యు కావచ్చును. సమితి ప్రెసిడెంట్‌గా, లెజిస్లేటర్‌గా కంటిన్యు కావచ్చునని 25-3-72 తేదీన జి.ఓ. మూలంగా తెలియజేశారు. ఒక సమితి అధ్యక్షుని కోసం జి.ఓ. యిచ్చారు. అంతకుముందే 64 చిత్తు చట్ట ప్రకారం లెజిస్లేటర్‌గా ఉన్నవారు 15 రోజుల లోపల రాజీనామా అప్పగించాలని, తెలియక రాజీనామా చేశారు. ఈ యొక్క చట్టం ఎందుకు అవసరం వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. డిసెంట్రలైజేషన్ అని ఒక ప్రక్క చెబుతూ కలెక్టర్‌ను డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్‌గా పెడుతూ, ప్రతి డెవలప్‌మెంట్ బోర్డు యాక్టివిటీస్ అన్ని కలెక్టర్‌కు అప్పజెపుతూ నామకః ఈ బాడీస్ పెట్టారు. గాని పవర్స్ ఏమి లేకుండా పోయినాయి. ఇప్పుడు నరసింహంగారి రిపోర్టు వచ్చిన తరువాత సమితులు ఉండాలా, త్రి టయర్ సిస్టమ్ ఉండాలా, టు టయర్ సిస్టమ్ ఉండాలా అని తర్జన భర్జనలు పడుతున్న సమయంలో ఈ చట్టాన్ని యిప్పుడు తీసుకువచ్చి ఆమోదం పొందవలసిన అవసరం ఏమి వచ్చినదో నాకు అర్థం కాలేదు. నరసింహంగారి రిపోర్టులో లెజిస్లేటర్‌గా ఉన్నవారు సమితి ప్రెసిడెంట్‌గా ఉండడంలో తప్పులేదు, జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉండవచ్చునని రెకమెండ్ చేసినట్లు తెలుస్తున్నది. ఈ చట్టాన్ని అలాంటప్పుడు మళ్ళీ సవరించవలసిన అవసరం ఎందుకు వస్తున్నదో తెలియడం లేదు. దీనిని ప్రవేశపెట్టవలసిన అవసరం లేదని భావిస్తూ దీనిని ఆతృతతో చేసుకోకుండా దీనిని డ్రాప్ చేసుకుంటే బాగా ఉంటుందని మంత్రిగారితో మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సాంబశివరాజు (గజపతినగరం) :—అధ్యక్షా, పంచాయితీరాజ్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన బిల్లును సమర్థిస్తూ ఉన్నారు. 64 సంవత్సరంలో పంచాయితీ సమితి, జిల్లా పరిషత్ యాక్టు వచ్చినప్పుడు మేము అందరము ఊహించింది ఏమంటే — ఒక సమితి అధ్యక్షుడు, ఎమ్.ఎల్ ఎ.గా గాని, ఎమ్.పి.గా గాని ఉండకూడదు. ఎమ్.ఎల్ ఎ. అయితే సమితి అధ్యక్షుడుగా ఉండకూడదు అని మేము అంతా ఊహించుకొన్నాము. అయితే 72 వ సంవత్సరం ఎన్నికలు అయిన తరువాత, సమితి అధ్యక్షుడు ఎమ్ ఎల్.ఎ గా ఎలక్టు అయితే రాజీనామా చేయవలసిన అవసరం లేదని వారు క్లారిఫై చేయడం, క్లారిఫికేషన్ ఆఖరుకు రావడంవల్ల చాలమంది తెలియనివారు రాజీనామా యివ్వడం జరిగింది. ఎప్పుడైనా, ఏ వ్యక్తి అయినా రెండు పదవులలో ఉండడం సబబు అయిన పని కాదు. ఇది చాల మంచిది అని చెప్పక తప్పదు. మాట్లాడేటప్పుడు చాల మంది సభ్యులు పంచాయితీ సమితులను అబాలిష్ చేయాలి, జిల్లా పరిషత్‌లను తీసివేయాలనే ఒక వాదనను పెట్టారు. 59 ముందు గ్రామాలలో ఉన్న పరిస్థితి, ఈనాడు గ్రామాలలో ఉన్న పరిస్థితి చూస్తే, 59 నాటికి ఏ గ్రామానికి రోడ్ గాని స్కూల్ బిల్డింగ్ గాని లేదు. గ్రామాలలో కలెక్టర్ రెస్పాన్సిబిలిటి ఉన్న అవకాశాలు ఎక్కడా లేవు. ఈనాడు ప్రతి గ్రామంలో రైతులలో ప్రజలలో ఉత్సాహం వచ్చి ఏదైనా కార్యక్రమం సమితి ఆఫీసర్ దగ్గరకు వెళ్ళి శాంక్షన్ చేయించుకొని స్కూల్ బిల్డింగ్ కట్టించుకుందాము, రోడ్ వేయించుకుందాము, పంచాయితి బిల్డింగ్ కట్టించుకుందాము అనే ఉద్దేశ్యం ప్రతివారిలో కలిగింది. ఇప్పుడు ఎందుకు తగ్గింది అంటే — 64 వరకు గ్రాంట్స్ తగ్గించడంవల్ల యాక్టివిటీస్ తగ్గినాయి. కాని లీడర్ షిప్‌లో లోపం అని గాని, యింకో విధమైన లోపం అని గాని చెప్పడానికి వీలు లేదు. పంచాయితీరాజ్ మినిస్టర్ కొన్ని పవర్స్ తీసివేయడం జరిగింది. ఈనాడు మేము ప్రాక్టికల్‌గా చూస్తున్నాము. అఫిషియల్స్ అయితే న్యాయం చేస్తారు, నాన్ అఫిషియల్స్ అన్యాయం చేస్తారు అనే దృష్టి పెట్టుకొని చేసి ఉంటారు అని అంటున్నాను. అఫిషియల్స్‌లో ప్రతివారు రూ. 5, 10 పుచ్చుకోవడం జరుగుతున్నది. ఒక మాస్టర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడం కోసం యింకొక నలుగురు మాస్టర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతున్నది. నాన్ అఫిషియల్ అయితే తన పార్టి వాడిని చేసుకుంటాడు గాని డబ్బు పుచ్చుకొని చేసిన నాన్ అఫిషియల్ లేడు అని చెపుతున్నాను. నరసింహం కమిటీవారు సిఫార్సులు చేస్తున్నారని చెపుతున్నారు. అది వచ్చిన తరువాత సమగ్రమైన బిల్లు ప్రవేశపెట్టవచ్చునని మంత్రిగారికి మనవిచేస్తూ ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను.

Sri R Dasaratharama Reddy:—Last time we discussed in this House whether the Act as it has been passed by this Legislature fully reflects the intention of the Legislature viz, whether these persons when they are elected should continue to be Members of the Legislature or they should cease. Previously the opinion was given by the Secretariat that they could not hold these posts. Recently, when certain Members were elected and a representation was made to the Chief Minister, the Chief Minister sought the opinion of the Legal

Department. The Legal Department then gave an opinion which was criticised by Members as being inconsistent with the opinion expressed on an earlier occasion. Then a question arose whether the opinion was secured for a particular purpose or this opinion is justified in the language of the Act. It was then made clear by the Deputy Chief Minister and others that would get the opinion of the Advocate General and if it is expressed that there is a lacuna in the Act, the Act would be amended accordingly so that it may be consistent with the wishes expressed by the Legislature on the policy matter that has been decided years ago. It is for that brief purpose that this amendment is now brought. I am not now trying to justify that this is sound. But this is the opinion that was taken or the will of the Legislature when the Bill was passed. Now new Members have come into this House and we have the experience of six or seven years whether this would be sound or not. The Legislature certainly has the right now to revise it policy and take a new decision. And the new policy decision may be that there is no legal impediment or otherwise for a person holding both offices. If that is the view of this House, then a new Bill could be introduced and we can take fresh opinion and that may be brought in line in the new Act. But the present purpose is only to remedy the defect because the Legislature had previously expressed its wish that these Members should not hold both the posts at the same time. It is on the basis of the assurnnce that was given to this House. that this Bill is brought. Therefore, I am not shwing that this should be passed now. But this is only on the basis of the assurance that was mad, it was brought and if this comes into effect, it would not in any manner interfere with the new Bill that is coming. If the House takes a different opinion, certainly this can be deleted.

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ) :—అధ్యక్షా, ఈ అమెండుమెంటు తీసుకురావడంలో వున్న ఉద్దేశం సర్వజనామోదకరమైనది. ఒక మనిషి అనేక ఉద్యోగాలలో వున్నట్లయితే దేనికీ జస్టిస్ చేయలేడు. అందువలన, అది సబబుకాదు, యీ అమెండుమెంటును మేము చిత్తశుద్ధితో సపోర్టు చేస్తున్నాము. అయితే, యీ పోస్టుల విషయంలో కొంత క్లారిఫికేషన్ కావలసివున్నందువలన, యిది యిప్పుడు తీసుకురావడం జరుగుతున్నది. అయితే, యీ విషయమై, దీనికి అనుకూలంగా మన హౌస్ యిదివరకే తన అభిప్రాయాన్ని వెలిబుచ్చడం జరిగింది. అందువలన, ఇప్పుడు ప్రత్యేకంగా సభలో తర్జనభర్జనలు చేయవలసిన అవసరం ఏమీ లేదు. సిద్ధాంతం ఒకటే కాబట్టి, ప్రత్యేకంగా వివరాలలోకి ఇప్పుడు వెళ్ళవలసిన అవసరం కూడా లేదు. అందులోను, ముఖ్యంగా, యీ పంచాయితీసమితులు, జిల్లాపరిషత్తులు యీ వ్యవస్థే అసలు వుండాలా, అక్కరలేదా అనే సమస్యవస్తున్నప్పుడు ; ఆ పరిణామాలు సరిగా జరగలేదు. దీనిని ఎబాలిష్ చేయుమనే ఉద్దేశంతో వస్తున్నప్పుడు, యిలాంటి పరిస్థితులలో సమితులు జిల్లా పరిషత్తులుగాక యింకో ఉద్యోగం వుండడం కేవలం అన్యాయం అంటున్నప్పుడు, జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితుల ప్రస్తుత పరిస్థితినిబట్టి చూస్తే—అసలు ఏ విధంగా చూసినా యీ రెండు పోస్టులు వుండడం సమంజసం కాదనే వుద్దేశంతో యీ అమెండుమెంటు తీసుకురావడం చాలా సబబైనది.

నిర్వివాదమైనది. అందువలన, ఇందులో ఏ విధమైన విమర్శలేకుండా, యునానిమస్‌గా ఆమోదిస్తే మంచి విషయమవుతుందని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, ఈ సవరణ గురించి అనేకమైన వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఇది అవసరమా, లేదా అనే విషయం ఒకటి; ప్రతిపక్షసభ్యులు—అసలు యీ వ్యవస్థను మారుస్తామని చెబుతున్నారుగదా, అటువంటప్పుడు ఎందుకు దీనిని తీసుకువస్తున్నారు? అని ప్రశ్న వేశారు. సభ్యులుచెప్పినట్లుగా మొదటినుంచి, ఒకేవ్యక్తి రెండు పదవులు అలంకరించడం మంచిదికాదనే సూత్రంపై మొదట, యీ పంచాయితీ సమితీస్ అండ్ జిల్లా పరిషత్సు ఆక్టు మనం ఎప్పుడయితే తీసుకొచ్చామో, ఆరోజునే యీ సూత్రాన్ని మనం అంగీకరించాము; ఇన్నాళ్ళు బాగా నడుస్తూవచ్చింది; మధ్యలో ఒక అనుమానం వచ్చింది; దానిపై ఎడ్వొకేట్ జనరల్‌ను మనం సలహా అడిగడం, యీ విషయానికి కొంత ఆస్కారం వున్నదని వారు చెప్పడం జరిగింది. అయినా కోర్టు తీర్పు యిస్తేతప్ప, సరియైన పొజిషన్‌రాదు; కాని ఎందుకు మనం దీనిని డౌట్‌ఫుల్‌గా వుంచాలి? అనివెంటనే సవరణ తీసుకురావడంలో కూడా తప్పులేదు. ఒక ముఖ్యంగా, ఎల్. ఐ. సి. లోన్సు గురించి ఒక అమెండుమెంటు తీసుకొచ్చారు. మనమందరం గ్రామాలలో వెంటనే ప్రొటెక్టడ్ వాటర్ సప్లయ్ కావాలని కోరుతున్నాం. కాని, డబ్బులేదు. అప్పు తీసుకురావాలి. ఎల్. ఐ. సి. వారిని అడిగితే, గవర్నమెంటు సెక్యూరిటీ యిచ్చే అవకాశం వుంటే తప్ప యివ్వడానికి వీల్లేదు అంటున్నారు. అందుచేత, వెంటనే దానికి కావలసిన అమెండుమెంటు తీసుకువస్తేతప్ప మనం ఫర్‌దర్‌గా, ఒక సంవత్సరంలో ప్రతి గ్రామంలో మంచినీటి సరఫరా చేస్తామనే హామీని పూర్తి చేసుకోవడానికి అవకాశం లేదు. వెంటనే అది తీసుకురావలసి వచ్చింది. సి. వి. కె. రావు గారికి—కాకినాడ మునిసిపాలిటికి సంబంధించి—అక్కడి సరఫరాకు సంబంధించి వారికి అవసరంలేకపోయినప్పటికి—ఎందుకు తొందరపడుతున్నారు, ఇది అవసరం లేదు అని వారు ఎందుకు అన్నారో నాకు అర్థం కావడం లేదు; ఇది చాలా అవసరం. ఇప్పటికే చాలా ఆలస్యంగా తీసుకొచ్చారు అని అంటూవుంటే, అసలు ఎందుకు తీసుకొచ్చారు అని వారు అనడం చాలా హాస్యాస్పదంగా వుంది.

శ్రీ పి. జనార్దనరెడ్డి (పమాలాపూర్) :—అధ్యక్షా, అసలు యీ అమెండుమెంటులో, దీనికి అమెండుమెంటు తీసుకురావాలని కోరుతున్నాను. ఎందుకంటే, పంచాయితీరాజ్ సంస్థల ద్వారా బీద ప్రజానీకానికి, వెనుకబడిన ప్రజానీకానికి మనం మేలు చేకూర్చుతామని కంకణం కట్టుకున్నామన్నాం. అది దీనిలో కనబడడం లేదు. దీనిలో బాక్‌వర్డుక్లాసెస్, షెడ్యూల్డుక్లాసెస్ నుంచి వచ్చిన ఎం. ఎల్. ఎస్ సమితి ప్రెసిడెంట్సుగా కూడా వుంటే బాగుంటుందని ఒక అమెండుమెంటు తీసుకురావలసినదని కోరుతున్నాను. వారు లేకపోతే, వారికి చాలా ఇబ్బందులు వున్నాయి. ఎందుకంటే, మనస్టేట్‌లో ఇద్దరు ముగ్గురు సమితి ప్రెసిడెంట్సు బాక్‌వర్డుక్లాసెస్, షెడ్యూల్డుక్లాసెస్‌కు చెందిన వారు వున్నారు. వారికి అన్యాయం జరుగవచ్చుననే అనుమానం వుంది. ఇంకొకటి ఇది సత్యనారాయణరావుగారన్నట్లు పక్షపాతబుద్ధితో కూడినట్లుగా వుంది. ఎందుకంటే ఒక్క పంచాయితీసమితులకు, జిల్లా పరిషత్తులకు

మాత్రమే యిది ఎందుకు లిమిట్ చేశారు? పంచాయితీ సమితిలో లక్షరూపాయిల ఫండు కూడా లేదు. లక్షరూపాయలకు యజమాని అయితే చాలాగొప్ప, కాని, కోఆపరేటివ్ సంస్థంలో అయిదుకోట్లు, పది కోట్లు వున్నవి వున్నాయి. వారికి యం. యల్. ఏస్ అధ్యక్షులుగావుండి నడుపబడుతూవుంటాయి. మొన్ననే అసెంబ్లీలో గవర్నమెంటు ప్లీడర్‌గావుంటూ ఎం. యల్. ఎగా వుండవచ్చునని బిల్లు వచ్చింది. ఇట్లా, వేరే రంగాలకు సంబంధించి ఎం. యల్. ఎలు రెండు మూడు పదవులలో వుండవచ్చునని అన్నప్పుడు, ఒక్క పంచాయితీసమితులకు, జిల్లా పరిషత్తులకు మాత్రం అది ఎందుకు వర్తించదు? అట్లానే, యీ పంచాయితీ సంస్థలలో ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌కు సరియైన ప్రాముఖ్యత వున్నట్లు కనబడదు. కలెక్టర్సుకు వున్న అధికారాలు, డి. ఆర్. ఓస్‌కు వున్న అధికారాలు. ఆర్. డి. ఒస్‌కు వున్న అధికారాలు మించిపోయిన అధికారాలుఇచ్చారు. పంచాయితీరాజ్‌కు సంబంధించి, నరసింహం కమిటీ వచ్చిన తరువాత, మార్పు చేస్తాం అంటున్నారు. ఆ మార్పు వచ్చే సందర్భంలో యీ అమెండుమెంటు తీసుకురావడం ఎంతవరకు సబబు అనేది ఆలోచించవలసి వున్నది. అట్లానే అధిరులకు మితిమీరిన అధికారాలు యివ్వడం మంత్రులు టూర్ ప్రోగ్రామ్స్‌ను కూడా వారు కొశ్చెన్ చేస్తున్నారు; కలెక్టరును అడిగితే, మంత్రి ఎట్లా పెట్టాడు నా జిల్లాలో టూర్? అని అడుగుతున్నారు. డి. ఆర్. ఓస్. వారి కులానికి సంబంధించిన అధ్యక్షులున్న సమితులకు ఎక్కువ ఫండ్సు యివ్వడం, లేకపోతే వారిని అవస్థ పెట్టడం జరుగుతోంది. సమితులలో కోరం లేకపోయినా కోరం ఉన్నట్లుగాచేసి సంక్షన్సుకూడా జరుపుకోవడం జరిగింది. ఇటువంటి అన్యాయాలు యీ సమితి అధ్యక్షులద్వారా జరుగుతుంటే అసలు యీ పంచాయతీరాజ్ వ్యవస్థను బాగుచేస్తాము, యీ సంస్థలను ఎమెండుచేసి ఏవో చేస్తామనిచెబితే ఎవ్వరికీ నమ్మకంలేదు. అందువల్ల ఆమూలంగాతీసి వేరే బోర్డ్సుద్వారా నడుపుతుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. ఎల్లారెడ్డి (ఇందుర్తి) :— అధ్యక్షా, పంచాయతీరాజ్ వ్యవస్థలో యీ సమితులు, జిల్లా పరిషత్తులు ఏవిధంగా పనిచేస్తున్నాయనేది గమనించినట్లయితే యివి చాలా అపజయం పొందాయనేది చాలా స్పష్టంగా అర్థమవుతుంది. వీటివల్ల ప్రజలకు ఉపయోగం లేకుండా యివి నిరుపయోగంగానే తయారయినాయనేది స్పష్టంగాతెలుస్తోంది మొట్టమొదట యీ సమితులను, జిల్లా పరిషత్తులను ఏర్పాటు చేయడానికి బిల్లుపై చర్చలు జరిగినప్పుడే ఇండైరెక్టు ఎలక్షనులద్వారా ఎన్నికలు జరిపితే ప్రజానీకానికీ, పేద ప్రజలకూ, ప్రజాస్వామ్యానికీ ఏమీ ఉపయోగపడు, భూస్వాములకూ, పై తరగతుల వారికి మాత్రమే ఉపయోగపడతాయి, అంతేగాక కుట్రలకు, కుతంత్రాలకూ కూడా మూలస్థానాలుగా తయారై ప్రజలకు ఎందుకూ పనికిరాకుండా పోతాయని ఆనాడే చాలా మంది చెప్పడం జరిగింది. నేనుకూడా ఆబిల్లు చర్చకు వచ్చినప్పుడు యిక్కడఉన్నాను. డైరెక్టు ఎలక్షన్సు పెడితే తప్ప యిండైరెక్టు ఎలక్షన్సుద్వారా ఉపయోగం ఉండదని నేనుకూడా ఆనాడు చెప్పడం జరిగింది. ఇప్పుడు అనుభవంతో అది తెలిసివచ్చింది. మంత్రిగారు యింతకుముందు రెండుమూడుసార్లు మోడ్ ఆఫ్ ఎలక్షనులో మార్పు తెస్తాము. ఇప్పుడున్న ప్రకారం ఎలక్షనులు జరపడంవల్ల అనేక అనర్థాలు కలుగు

తున్నాయని చెప్పారు. దీనినిబట్టి యిదివరకు పెట్టినపద్ధతి తప్పుఅని వారే ఒప్పుకొంటున్నారన్నమాట. అయితే ఆ తప్పుడు పద్ధతిని తీసేసి యిప్పుడు ఏ పద్ధతి పెడుతున్నారో స్పష్టంగా చెప్పడంలేదు. ఇండైరెక్టు ఎలక్షనులద్వారానే సరిగాలేదనుకొంటున్నప్పుడు వారింకొక పద్ధతేదైనా పెట్టితే యింకా వైడర్ స్కేలులో కరప్షను రావడానికి అవకాశం ఏర్పడుతుంది. వాస్తవంగా సామాన్య ప్రజానీకానికి సేవ చేయాలంటే డైరెక్టు ఎలక్షనులు పెట్టితేతప్ప ఉపయోగం ఉండదు. ఏమైనా పంచాయతీ సమితుల అధ్యక్షులు ఏవిధంగా వీటిని నడిపిస్తున్నారనేదానిమీద దీని మంచిచెడ్డలు ఆధారపడివుంటాయి. ఇవి ఏ విధంగా నడపబడుతున్నాయో చెప్పడానికి నేనొక ఉదాహరణ యిస్తున్నాను. ఎలక్షనులు జరపడంలో గూర్పు, కాంప్స్, దేశాటన—యీ రాష్ట్రంనుండి యితర రాష్ట్రాలకు దూరదూర ప్రాంతాలకు పర్యటనలు చేయించడం జరుగుతున్నది. దీనికి వేలకొలది రూపాయలు ఖర్చుచేస్తున్నారు. దానిని ఆపడానికైనా ప్రభుత్వానికి అధికారం ఉన్నదా? అది ఎవరూ చెప్పజాలడంలేదు. కాంప్సు పెట్టి దేశాటన చేయించడం—మెజారిటీ లేనివారు గలాభాచేసి యిందులోనుంచి కొంతమందిని లాక్కుపోవడం జరుగుతూవచ్చింది. ఇప్పుడు యింకొక క్రొత్త పద్ధతి వచ్చింది. అదేమంటే—రెండుకాంప్స్ ఏర్పడి ఇద్దరూ కూర్చున్నతరువాత మెజారిటీలేని కాంపువారు హాలులోనికి వచ్చిన తరువాత ఆఫీసర్సు కూర్చుని ఉండగా. యితర సిబ్బంది ఉండగా, మట్టూ పోలీసులు ఉండగాకూడా అక్కడికక్కడ గలాభా పుట్టించి కూర్చున్నవారిమీద కారం చల్లి లేవగొట్టి తీసుకుపోవడమనే పద్ధతి యిప్పుడు క్రొత్తగా అమలులోకి వచ్చింది. మొన్న 7వ తేదీన మా హుజూరాబాద్ సమితి కార్యాలయంలో ఎన్నిక యీ పద్ధతిలో జరిగింది. కంచే చేనుమేస్తే యిక రక్షణ ఎక్కడ? పోలీసువారు, అధికారులు—అంతా ఉన్నారు. అందరూ వుండగా కూడా—కారంకొట్టి తీసుకుపోవడం ఏమిటి? కోరంలేకుండా ఎట్లా చేశారనేది తరువాత ఆలోచించుకోవచ్చుగానీ కారంకొట్టి లేవదీసుకుపోవడం ఏమిటి? ఇట్లా సభ్యులను లేవదీసుకుపోవడానికి ప్రయత్నంచేశారు. ఇంకొకపక్షంవారు అడ్డగించారు. పోట్లాట జరిగింది. కుస్తీలు పట్టుకున్నారు. అంతకు ముందే తయారై—కారం పొట్లాలు తీసుకువచ్చి అప్పుడు చల్లారన్నమాట... ........

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— అధ్యక్షా, ఆ ఎలక్షను జరిగినప్పుడు నేను ఆ హాలులో ఉన్నాను, వారులేరు. మెజారిటీ కూడా ..........

శ్రీ బి. ఎల్లారెడ్డి :— ఈ పని ఆయనే చేయించారు............

శ్రీ పి. జనార్దనరెడ్డి :— మెజారిటీ లేకుండె. కోరంలేకుండె. ఎలక్షను ఆఫీసరుకూడా పొరపాటున ఎలక్షన్ చేయించాడు ఆయన అగ్రీ అయినాడు. కోరం లేకపోయినా ఎలక్షను జరుపుకోవడం క్రొత్తపద్ధతి — ఏనాడు జరగనిది.

శ్రీ బి. ఎల్లారెడ్డి :— కోరంఅంటే అందరు సభ్యులూ వచ్చిన తరువాత ఆ హాలులో లేకుండా చేయడానికి ప్రయత్నం చేయడం—ఇదొక క్రొత్తపద్ధతి. కూర్చున్న వారిని తీసుకుపోవడానికి కారంచల్లి ప్రయత్నాలు చేయడం — ఇదొక క్రొత్త పద్ధతి. అధ్యక్షులున్నారు. వారిని పక్షపాతం వహించేవారనడానికి వీలులేదు, అటువంటి అధ్యక్షుల సమక్షంలో యిది జరిగింది. అధికారులు రికార్డుచేశారు. ఈ పద్ధతిలో

ఎన్నికలు జరిగేటట్లయితే అసలు సమితులే అనవసరం, సమితులను రద్దుచేయాలి. ఈ విధంగా నడిస్తే ప్రజలకు యీ ప్రజాస్వామ్యంలో ఏవిధమైన ఆశా ఉండదు. వారికి ప్రజాస్వామ్యంమీద నమ్మకమే లేకుండాపోతుంది. ఇది అరాచకానికి దారితీస్తుంది. ప్రజాస్వామ్యంలో నమ్మకమున్నది. ప్రజలనుకూడ యీ పంథాలో నడిపిస్తామనిచెప్పిన తరువాత యిటువంటి తప్పుడు పద్ధతులకు దిగితే—కంచే చేనుమేస్తే యికదారిఏది ?

శ్రీ వి. పాలవెల్లి :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్—బిల్లుపై మాట్లాడకుండా క్వశ్చన్ అవర్ మాదిరి మాట్లాడడం సరైనది అవుతుందా అని అడుగుతున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ :—పంచాయతీలకు సంబంధించే మాట్లాడారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఈ బిల్లును చాలా లేటుగా తెచ్చారు, ప్రభుత్వం ఊరుకుని ఊరుకుని కుంభకర్ణుని మాదిరి నిద్రపోయి ఇప్పుడే తెలిసినట్లు బిల్లు తీసుకువచ్చారు. హేస్టీగా చేస్తుంటారు. పోరపాటని సవరించుకుంటూంటారు. చిన్న పిల్లలు తప్పులు చేసి చెంపలు వాయించుకునేట్లు ఉంది మంత్రులు చేసే పనులు. ఈ మంత్రిగారే పంచాయతీ సమితులను రద్దు చేస్తామని అన్నారు. మేము అడిగేసరికి నేను అట్లా అనలేదు అన్నారు. నిజానికి పంచాయతీ సమితులవల్ల ప్రజలకు ఏ రకమైన మేలు జరగడం లేదు. వాటిని ఎబాలిష్ చేస్తేనే మంచిది. ఎన్నికలు వచ్చాయంటే సభ్యులను ఎత్తుకుపోయి తిరుపతిలో పెడరారు. బెంగళూరు తీసుకుపోతారు. ఈ ఎన్నికల సమయంలో నేను ఒకసారి తిరుపతి పోయేసరికి ఒకాయన పట్టు జుబ్బాలు వేసుకుని ఉన్నాడు. ఆయనను అక్కడకు తీసుకుపోయి పట్టు జుబ్బాలుకూడా కుట్టించి పెట్టారన్న మాట. సమితి చేర్మన్ కావాలంటే ఇటువంటివిచేసి లక్షలు ఖర్చుచేస్తున్నారు, డైరెక్టు ఎలక్షన్ పెడితే వీరెవ్వరూ రారు. పదవిలోనికివచ్చి వ్యతిరేకంగా ఉన్న వారిపై కక్ష తీర్చుకుంటూ ఉంటారు. వారి గ్రామానికి ఏ పని చేయరు. టీచర్లకు సరైన జీతాలు ఇవ్వరు. వీటిని ఎబాలిష్‌చేస్తే మంచిది, పంచాయతీ సమితి చేర్మన్‌గా ఎక్కడైనా ఒక్క షెడ్యూల్డు కులం వాడైనా ఉన్నాడేమో చూడండి, లేడు, వీటిని ఎబాలిష్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హయగ్రీవాచారి :—అధ్యక్షా, గౌరవ సభ్యులు దశరథరామిరెడ్డిగారు మార్చి 25 నాడు మెమోరాండం అందచేసినప్పుడు ఈ చట్టం సవరణ చేస్తామని చెప్పడం జరిగింది. ఆ వాగ్దానం తీర్చడానికి ఈ సవరణ తీసుకువచ్చాము. కుంభకర్ణుని నిద్ర అంటూ కొందరు సభ్యులు మాట్లాడారు. మాట్లాడవచ్చును. ప్రతిపక్షంలోని వారు ఆ మాత్రం మాట్లాడకపోతే సభ రుచిగా ఉండదు. సభ్యులు సవరణ తీసుకురావాలని కోరిన మీదట ఈ సవరణ బిల్లును తీసుకురావడం జరిగింది. విమర్శించే అధికారం లేదని నేను అనను. నరసింహం గారి రిపోర్టు సెప్టెంబరులో ఇస్తామని అన్నారు. కానిని ప్రభుత్వం పరిశీలించి నిర్ణయానికివచ్చి బిల్లు తీసుకురావాలంటే కొంత టైం పడుతుంది. దానిని సభలో చర్చించి రీజినల్ కమిటీకి పంపి, అక్కడ వారు అవసరమైతే సబ్ కమిటీకి పంపి, లేదా అవసరమైతే జాయింట్ సెలెక్టు కమిటీకి పంపి, తిరిగి సభకు వచ్చిన తరువాత ఉభయ సభలలోను పాసై చట్టం కావాలంటే ఒక సంవత్సరం వరకు పట్టినా పట్టవచ్చును. కొద్ది రోజులలో తీసుకువస్తామని చెప్పిన

సవరణను ఈ లోగల తీసుకురావడం మంచిదని భావించి చేసిందే తప్ప మరొక ఉద్దేశం లేదని చెబుతున్నాను. సభ్యులు బిల్లుకు సంబంధించే చర్చించవచ్చును కాని అవసరం లేని విషయాలపై కూడా చర్చ జరిగింది. హుజూరాబాదు ఎన్నికల విషయం కూడా ప్రస్తావనకు వచ్చింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— దానిపై దర్యాప్తు చేయించాలి.

శ్రీ బి. ఎల్లారెడ్డి :— హైకోర్టులో ఉంది ఇప్పుడు.

శ్రీ టి. హయగ్రీవాచారి ;— ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయికి సంబంధించి ఇది వరలో మనవిచేశాను. ఎల్. ఐ సి నుంచి లోన్ రావాలంటే చట్టంలో సవరణ కావాలి. మంచి నీళ్ల వసతి అనేది మనకు పెద్ద సమస్యగా ఉన్నప్పుడు, ఆ వసతి కలిగించడానికి లోన్ తీసుకోకపోతే అన్యాయం చేసిన వారం అవుతాము. ఇందులో మోసగించడం లేదు. వారిని అభినందిస్తున్నాను. ఉద్యోగుల లాభాలు గురించి చెప్పారు. అప్పుడప్పుడు అది జరుగుతూంటాయి. దానికి పెద్దగా తీసుకోవలసిన అవసరం లేదు. రీజినల్ కమిటీనుంచి వచ్చిన తరువాత మరల చర్చకు వచ్చినప్పుడు అవసరమైతే ఆలోచించవచ్చును. ఈ బిల్లును రీజినల్ కమిటీకి పంపడానికి ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :— సవరణ బిల్లు తీసుకురావడానికి సంవత్సరం అంటున్నారేమిటి ?

శ్రీ టి. హయగ్రీవాచారి : ఆలస్యం చేయాలని ప్రభుత్వ ఉద్దేశం కాదు. రిపోర్టు వచ్చి నిర్ణయం తీసుకుని అన్నీ జరిగేటప్పటికి సంవత్సరం పట్టినా పట్టవచ్చును అన్నాను. సాధ్యమైనంత తొందరలో తేవాలనే ప్రభుత్వ ఉద్దేశం.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1972 be referred to the Regional Committee for consideration and report to the Assembly".

The Motion was adopted.

Mr. Speaker :–Now the House stands adjourned till 8-30 A.M. on Wednesday, the 16th August, 1972 (5 P. M.)

The House then adjourned till Half Past Eight of the Clock on Wednesday the 16th August, 1972.